అక్షర విజేత
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
జిల్లాల అనుబంధం

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITOR
7702866885
9059324231
అక్షర విజేత
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

•సంపుటి : 4 •సంచిక : 212 హైదరాబాద్ సంపాదకులు బి.అనిల్ కుమార్ గురువారం 29 ఆగస్టు 2024 •పేజీలు : 11 •వెల : 6/-

# నా కుటుంబం కబ్జా చేసినట్లు నిరూపిస్తే...

## రేవంత్ సంచలన వ్యాఖ్యలు!



**అక్షరవిజేత తెలంగాణ :** ప్రస్తుతం తెలంగాణలో "హైడ్రా" వ్యవహారం తీవ్ర చర్చనీయాంశం అవుతున్న సంగతి తెలిసిందే. చెరువులను ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా.. ఏ మాత్రం ఉపేక్షించేది లేదంటూ హైడ్రా విరుచుకుపడుతుంది.. ఉదయాన్నే బుల్డోజర్లతో అక్కడ వాలిపోతుంది.. మధ్యాహ్నానికి పని పూర్తి చేసేస్తున్న పరిస్థితి! ఈ సమయంలో రేవంత్ సర్కార్ పై పలు వర్గాల నుంచి ప్రశంసల జల్లులు కురుస్తుండగా.. ఇంకొంతమంది మాత్రం భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై ఇప్పటికే స్ట్రాంగ్ గా రియాక్ట్ అయిన రేవంత్ రెడ్డి.. అధర్మంపై ధర్మం గెలవాలంటే యుద్ధం అనివార్యం అన్నట్లుగా వ్యాఖ్యానించారు కూడా!

ఈ క్రమంలోనే తాజాగా మరోసారి హైడ్రా వ్యవహారంపై సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. సచివాలయంలో మీడియాతో నిర్వహించిన చిట్ చాట్ లో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు. ఇందులో భాగంగా... ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్ లలో ఎవరు నిర్మాణాలు చేసినా కూల్చివేస్తామని తెలంగాణ ముఖ్యమంత్రి మరోసారి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా స్పందించిన రేవంత్... హైడ్రా దూకుడు ఆగదన్నట్లుగానే స్పందించారు. ఎఫ్.టీ.ఎల్., బఫర్ జోన్, చెరువులు, నాళాలపై కూల్చివేతలకే తొలి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. హైడ్రా కూల్చివేతలు మొదలుపెట్టిందే కాంగ్రెస్ నేత పల్లంరాజు నుంచని ఆయన క్లారిటీ ఇచ్చారు. ఈ విషయంలో పార్టీలతో సంబంధం లేదని స్పష్టం చేశారు.

కేటీఆర్ తన ఫామ్ హౌస్ కి అనుమతి సర్పంచ్ నుంచి తీసుకున్నట్లు చెబుతున్నారని.. సర్పంచులు ఎలాంటి అధికారిక అనుమతులు ఇవ్వరని రేవంత్ తెలిపారు. అసలు జన్వాడ ఫామ్ హౌస్ లీజుకు తీసుకున్నట్లు ఎన్నికల అఫిడవిట్ లో కేటీఆర్ ఎందుకు ప్రస్థావించలేదని ప్రశ్నించారు. ప్రజా ప్రయోజనాల కోసమే కూల్చివేతలని పునరుద్ఘాటించారు.

ఈ నేపథ్యంలోనే... తన కుటుంబం కబ్జా చేసినట్లు కేటీఆర్ చూపిస్తే దగ్గరుండి కూల్చివేయిస్తానని రేవంత్ స్పష్టం చేశారు. 30 ఏళ్ల కిందట కట్టిన అక్రమ నిర్మాణాలైనా సరే హైడ్రా చర్యలు తీసుకుంటుందని.. ఈ విషయంలో హరీష్ రావు సిద్ధమైతే ఆయన నేతృత్వంలోనే చెరువుల ఆక్రమణలపై నిజ నిర్ధారణ కమిటీ వేస్తామని రేవంత్ తెలిపారు.

# ప్రజాక్షేత్రంలో ఇంకా బలంగా పని చేస్తా..


## స్పష్టం చేసిన ఎమ్మెల్సీ కవిత



**అక్షరవిజేత తెలంగాణ :** బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఢిల్లీ నుంచి హైదరాబాద్‌కు చేరుకున్నారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఆమెకు బీఆర్ఎస్ శ్రేణులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కవితపై పార్టీ శ్రేణులు పూలవర్షం కురిపించాయి. బోకేలు ఇచ్చేందుకు కార్యకర్తలు, అభిమానులు పోటీపడ్డారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన వారిని చూసిన కవిత పిడికిలి బిగించి జై తెలంగాణ అంటూ నినదిస్తూ.. పార్టీ శ్రేణులకు అభివాదం చేశారు. అనంతరం భారీ కార్ల ర్యాలీతో సాయంత్రం జూబ్లీహిల్స్‌ని నివాసానికి చేరుకున్నారు.

ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ ఎప్పటికైనా న్యాయం, ధర్మం గెలుస్తుందని చెప్పారు. తాను ఎలాంటి తప్పు చేయలేదన్నారు. తాను కడిగిన ముత్యంలా అపవాదుల నుంచి బయటపడతానన్న కవిత.. నిజం కోసం పోరాటం చేస్తూనే ఉంటానన్నారు. ప్రజాక్షేత్రంలో ఇంకా బలంగా పనిచేస్తామన్నారు. ఇంటికి చేరుకున్న కవితకు నివాసంలో తల్లి శోభ, కేటీఆర్ సతీమణి శైలిమతో పాటు ఇతర కుటుంబీకులు ఘన స్వాగతం పలికారు. అనంతరం సోదరుడు కేటీఆర్‌కు కవిత రాఖీ కట్టారు. అలాగే, కుటుంబీకులను ఆలింగనం చేసుకొని.. తల్లి శోభమ్మ పాదాలకు నమస్కరించారు. రేపు ఎర్రవెల్లిలోని ఫామ్‌హౌస్‌కు చేరుకొని కేసీఆర్‌తో భేటీ అవుతారు.

# గుజరాత్‌లో భారీ వర్షాలు.. వరద ఉధృతికి కుప్పకూలిన బ్రిడ్జ్..



**అక్షరవిజేత గుజరాత్ :** గుజరాత్‌ను భారీ వర్షాలు ముంచెత్తాయి. సౌరాష్ట్ర ప్రాంతంలో గత మూడు రోజులుగా ఎడతెరిపి లేని వర్షాలు పడుతున్నాయి. దీంతో అనేక ప్రాంతాల్లో వరద పోటెత్తుతోంది . పలు నగరాల్లో ప్రధాన రహదారులపై నడుము లోతు నీరు చేరింది. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న నదులు, డ్యాముల్లో నీటి మట్టం భారీగా పెరిగింది. దీంతో ఆయా నదులు ప్రమాదకర స్థాయికి మించి ప్రవహిస్తున్నాయి.ఈ క్రమంలో సురేంద్రనగర్ జిల్లాలోని భోగావో నదిపై ఉన్న చిన్న వంతెన వరద ఉద్ధృతికి ఒక్కసారిగా కుప్పకూలిపోయింది .100 మీటర్ల పొడవు ఉన్న ఈ వంతెన హబియాసర్ గ్రామాన్ని చోటిలా పట్టణంతో అనుసంధానిస్తోంది. ఈ వంతెనను ఐదేళ్ల క్రితమే నిర్మించినట్లు హబియాసర్ గ్రామ సర్పంచ్ తేజాభాయ్ భర్వాద్ తెలిపారు. 'నాని మోర్సాల్ గ్రామ సమీపంలోని డ్యామ్ పొంగి పొర్లడంతో పెద్ద ఎత్తున నీరు నదిలోకి ప్రవేశించింది. ఆ వరద ఉధృతికి వంతెన కూలిపోయింది. అదృష్టవశాత్తూ ఈ ఘటనలో ఎవరూ గాయపడలేదు' అని చోటిలా సబ్ డివిజనల్ మెజిస్ట్రేట్ కేకే శర్మ తెలిపారు. బ్రిడ్జ్ కూలిపోతున్న దృశ్యాలు ప్రస్తుతం నెట్టింట వైరల్‌గా మారాయి.

# భారత్‌లో రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మరణాలు : నితిన్ గడ్కరీ



**అక్షరవిజేత ఢిల్లీ :** యుద్ధం, తిరుగుబాటు, నక్సలిజం కంటే భారత్‌లో రోడ్డు ప్రమాదాల్లోనే ఎక్కువ మంది ప్రాణాలు కోల్పోతు న్నారని కేంద్ర రవాణా, రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. ఫిక్కరీ రోడ్ సేఫ్టీ అవార్డ్స్ -కాన్‌క్లేవ్ 2024 ఆరో ఎడిషన్‌ను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. రోడ్ ప్రాజెక్టుల పేలవమైన వివరణాత్మక ప్రాజెక్ట్‌ల నివేదికల కారణంగా బ్లాక్‌స్పాట్స్ సంఖ్య పెరుగుతోందన్నారు. యుద్ధం, తిరుగుబాటు, నక్సలిజం వంటివాటి కంటే రోడ్డు ప్రమాదాల్లోనే జనం మరణిస్తున్నా రన్నారు. భారతదేశంలో ప్రతి సంవత్సరం 5 లక్షల ప్రమాదాలు జరుగుతున్నాయని.. 1.5లక్షల మంది మరణిస్తున్నారన్నారు. మూడు లక్షల మంది గాయపడ్డారన్నారు. దేశ జీడీపీలో మూడుశాతం నష్టమన్నారు. ప్రమాదాల్లో డ్రైవర్లను బలిపశువులను చేస్తున్నారన్నారు. ప్రమాదాలకు రోడ్ ఇంజినీరింగ్ కారహన్నారు. అన్ని రహదారులపై సేఫ్టీ ఆడిట్ నిర్వహించాల్సిన అవసరాన్ని గడ్కరీ నొక్కి చెప్పారు. అంబులెన్స్‌లు, వాటి డ్రైవర్ల కోసం రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ ఓ కోడ్‌ని సిద్ధం చేస్తుందని చెప్పారు. తద్వారా ప్రమాద బాధితులను త్వరితగతిన రక్షించేందుకు కట్టర్లు తదితర ఆధునిక యంత్రాలను ఉపయోగించేలా శిక్షణ ఇవ్వవచ్చ న్నారు. అంబులెన్స్‌లలో ఈ పరికరాలు ఉండవని.. దీంతో ప్రమాదాల్లో చిక్కుకున్న బాధితులను రక్షించడంలో మూడుగంటల వరకు జాప్యం జరుగుతోందన్నారు. అవసం మైన పరికరాలను గుర్తించేందుకు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లను సంప్రదించామని, వాటి వినియోగంపై పారామెడిక్స్‌కు శిక్షణ ఇస్తామని గడ్కరీ చెప్పారు. 2025 నుంచి అంతర్జాతీయ భద్రతా ప్రమాణాలతో కూడిన బస్సులను మాత్రమే అనుమతిస్తామని చెప్పారు. ఈ నిర్ణయం బస్సుల తయారీలో ప్రబలంగా ఉన్న పద్ధతులను పరిష్కరిస్తుందన్నారు. ఈ మార్పు ప్రజా రవాణా భద్రతా ప్రమాణాలను గణనీయంగా మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంటుం దన్నారు. ఇంజినీరింగ్ కాలేజీలు, ఐఐటీలు రోడ్ సేఫ్టీ ఆడిట్‌లను నిర్వహించేందుకు పరిశ్రమలు స్పాన్సర్ చేయాలని మంత్రి ప్రతిపాదించారు.

# సీనియర్ నాయకులు మృతి పార్టీకి తీరని లోటు

-నివాళులర్పించిన జిల్లా తెలుగుదేశం పార్టీ నాయకులు





**అక్షర విజేత, తాడేపల్లిగూడెం** తాడేపల్లిగూడెం రూరల్ మండలం, పెద్దతాడేపల్లి గ్రామం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు పసుమర్తి చందు మృతి చెందారు. ఆయన భౌతికాయాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. పసుమర్తి చందు మృతి చెందడం పార్టీకి తీరని లోటు అని అన్నారు. అత్యంత బాధాకరం వారి ఆత్మకు శాంతి కలగాలనిభగవంతుడుని ప్రార్థిస్తూ వారిభౌతికకాయాన్ని సందర్శించి నివాళులుఅర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పరామర్శించిన వారిలో జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ముళ్ళపూడి బాపిరాజు ,తాడేపల్లిగూడెం నియోజకవర్గం టీడీపీఇంచార్జ్ వలవల బాబ్జి తాడేపల్లిగూడెం నియోజకవర్గం శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్పశ్చిమగోదావరిజిల్లా తెలుగుదేశం పార్టీఅధ్యక్షులు మంతెన రామరాజు టిడిపి రాష్ట్ర కార్యదర్శి గొర్రెల శ్రీధర్ , జిల్లా టిడిపి తెలుగురైతు అధ్యక్షులు పాతూరి రాంప్రసాద్ తెలుగుదేశం, జనసేన, బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయాలి



**అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో జరుగుతున్న భూకబ్జాలు, అక్రమ నిర్మాణాలకు అధికారులు అడ్డుకట్ట వేయాలని నేషనల్ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ శ్రీనివాస్ అన్నారు. టేకులబస్తీ ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ పట్టణంలోని అనేక వార్డులలో ఆక్రమణ దారులు యదేచ్ఛగా ప్రభుత్వ, సింగరేణి భూముల కబ్జాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. లో ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణాలు చేపడుతున్నప్పటికీ అధికారుల నుంచి ఎలాంటి స్పందన లేదని పేర్కొన్నారు. బజార్ ఏరియాలో నడిరోడ్డుపై అనుమతులు లేకుండా బహుళ అంతస్తుల భవనాలు నిర్మిస్తున్నప్పటికీ ఇప్పటివరకు అధికారులు చర్య తీసుకున్న సందర్భాలు లేవని తెలిపారు. ఒకప్పుడు సింగరేణి సిరుల పంటగా వెలుగొందిన బెల్లంపల్లి ప్రస్తుతం భూకబ్జాలకు అడ్డగా మారిందని అన్నారు. ఇప్పటికైనా రెవెన్యూ, మున్సిపల్ అధికారులు స్పందించి భూ కబ్జాలు అక్రమ నిర్మాణాలు అడ్డుకోవాలని లేనిపక్షంలో నేషనల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు

# ద్విచక్ర వాహనదారులు నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలి

-లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తప్పవు

-నంబర్ ప్లేట్స్ లేకుండా వాహనాలను నడిపితే ఊరుకునే ప్రసక్తే లేదు

-వికారాబాద్ సిఐ నాగరాజు



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** ద్విచక్ర వాహనదారులు నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలని వికారాబాద్ సిఐ నాగరాజు అన్నారు. బుధవారం వికారాబాద్ సిఐ నాగరాజు తమ సిబ్బందితో వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో ద్విచక్ర వాహనదారులను ఆపి తగు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి ఆదేశాల మేరకు ద్విచక్ర వాహనాలను తనిఖీ చేస్తున్నామని అన్నారు. కొంతమంది లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తున్నారని, వాహనాలకు నంబర్ ప్లేట్స్ ఉండడం లేదని అన్నారు. నంబర్ ప్లేట్ లేకుండా డ్రైవింగ్ చేసే వారిపై, సౌండ్ పొల్యూషన్ చేసే వారి పైన, లైసెన్స్ లేకుండా డ్రైవింగ్ చేస్తే వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ప్రతి ఒక్కరు నిబంధనలకు అనుగుణంగా నడుచుకోవాలని హితువు పలికారు.

# రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని లలిత ఆసుపత్రిని ప్రారంభించిన ఎమ్మెల్యే కాలే యాదయ్య



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** పేదలు,మధ్యతరగతి వారిని దృష్టిలో ఉంచుకొని రోగులకు నాణ్యమైన సేవలు అందించాలని ఎమ్మెల్యే కాలే యాదయ్య సూచించారు.బుధవారం శంకర్ పల్లి పట్టణ కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన లలిత ఆసుపత్రిని ప్రారంభించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ,,,ఆస్పత్రి యాజమాన్యం వ్యాపార దృక్పథంతో కాకుండా సేవా దృక్పథంతో సేవలందించాలని ఎమ్మెల్యే తెలియజేశారు.ఆసుపత్రికి వచ్చే రోగులను ముందుగా ప్రేమగా పలకరించి,అనంతరం వారి సమస్యలను తెలుసుకొని సేవలందించాలని తెలియజేశారు.వైద్యో నారాయణి హరి అంటారని, కనిపించే డాక్టర్లే దేవుళ్ళతో సమానమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

# రాజన్నను దర్శించుకున్న మంత్రి పొన్నం ప్రభాకర్



**అక్షర విజేత వేములవాడ** వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా మంత్రికి ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, ఎస్పీ అఖిల్ మహాజన్, ఆలయ ఈఓ వినోద్ రెడ్డి స్వాగతం పలికారు. అనంతరం మంత్రి, ప్రభుత్వ విప్ నకు ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా వారు స్వామి వారికి ప్రత్యేక పూజలు చేసి, మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం అర్చకులు అద్దాల మండపంలో మంత్రి, విప్, కలెక్టర్, ఎస్పీకి ఆశీర్వచనం అందజేశారు.

# గణేష్ మండపాలు.. ఇవి తప్పనిసరిగా పాటించాల్సిందే

**అక్షర విజేత సిద్దిపేట** సిద్దిపేట డివిజన్లోని వినాయకుడి మండపాలు ఏర్పాటు చేసేందుకు తప్పనిసరిగా అనుమతి తీసుకోవాలని సిద్దిపేట ఏసీపీ జి. మధు సూచించారు. ఆగస్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు హెచ్ టి టి పి ఎస్://డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ . టీఎస్ పోలీస్. గౌట్ ఇన్ సైట్లో అప్లై చేసుకోవాలని సూచించారు. 2 బాక్స్ టైప్ లౌడ్ స్పీకర్లను మాత్రమే వాడాలని, రాత్రి 10 గం. నుంచి ఉ.6 వరకు వాటిని వినియోగించవద్దని తెలిపారు.



# ఉమ్మడి సర్వీస్ రూల్స్ అమలు చేయాలి




**అక్షర విజేత సిద్దిపేట** ఉమ్మడి సర్వీస్ రూల్స్ వెంటనే అమలు చేయాలని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు తిరుపతిరెడ్డి డిమాండ్ చేశారు. సిద్దిపేటలోని ఇంద్రానగర్ జెడ్ పి హెచ్ ఎస్ లో టి పి టి ఎఫ్ మండలాధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. సమావేశంలో తిరుపతి రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు రావలసిన 5 డి ఎ లను వెంటనే ప్రకటించాలన్నారు. రాష్ట్రంలో పెండింగ్ బకాయిల బిల్లులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# అధునాతన టెక్నాలజీతో రాక్ సిరామిక్స్ ఘనంగా ప్రారంభం

-ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించిన కళ్లెం నవజీవన్ రెడ్డి



**అక్షర విజేత /ఎల్బీ.నగర్** హయత్ నగర్ లోని సీఎంఆర్ షాపింగ్ మాల్ ప్రక్కన నూతనంగా ఏర్పాటు చేసిన హవెల్స్ బిజ్జట్టొ సిరామిక్స్ ని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ..యజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపారు.అదునాతనమైన టెక్నాలజీ తో ఏర్పాటు చేసిన ఈ సిరామిక్స్ షాప్ దిన దినం అభివృద్ధి చెందుతూ.. ఆర్థికంగా ఏదగాలని ఆయన కోరారు. నాణ్యమైన వస్తువులను ప్రజలకు అందజేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో యజమాని నోముల సైదులు రెడ్డి,సిబ్బంది నాయకులు సూర్య నాయక్,నర్సింహా రెడ్డి, నవీన్ కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# నూతన చట్టాల గురించి అవగాహన కార్యక్రమం




**-అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మవద్దు.**

**- విద్యార్థి దశలో క్రమశిక్షణ చాలా ముఖ్యం.**

**- ఇష్టపడి చదివి మీరు ఎంచుకున్న గోల్ రీచ్ కావాలి.**

**-విద్యార్థి దశలో సమయం వృధా చేయవద్దు, సమయం ఎంతో విలువైనది.**

**-చదువుకు సమయానికి ప్రాముఖ్యత ఇవ్వాలి.**

**-మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ.**

అక్షర విజేత సిద్దిపేట : ఈ కార్యక్రమంలో మహిళా పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ దుర్గ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం మహిళల పిల్లల రక్షణకు పెద్దపీట వేయడం జరుగుతుందన్నారు. ఆదేశానుసారం జిల్లా వ్యాప్తంగా అన్ని స్కూళ్లలో షీ టీమ్ ఫిర్యాదుల బాక్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు.

అమ్మాయిలను ఎవరైనా అవహేళన చేసిన మరియు ఏ విధమైన ఇబ్బందులకు గురిచేసిన వెంటనే లాంటి సమస్య ఉన్న ఒక చిట్టి రాసి బాక్స్ లో వేయాలని సూచించారు. దానికి సీక్రెట్ కి షీ టీమ్ బృందం వద్ద ఉంటుందని వారు వారానికి ఒకసారి వచ్చి కి ఓపెన్ చేసి అందులో ఉన్న ఫిర్యాదులపై తగు చర్యలు తీసుకుంటారని సూచించారు.

విద్యార్థిని విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, షీ టీమ్ నిర్వహిస్తున్న విధుల గురించి, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల గురించి, ర్యాగింగ్/ ఇవిటీజింగ్/ పోక్సో/ షీ టీమ్స్/ యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్ నేరాలు,నూతన చట్టాల గురించి, మరియు అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్ కాల్స్ మరియు మాటలు నమ్మవద్దు, సోషల్ మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుంది,మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటాం మహిళల భద్రత మా ముఖ్య బాద్యత.చదువుకునే సమయములో చెడు అలవాట్లకు బానిస కావొద్దు అన్నారు, ప్రతి ఒక్కరూ చదువుపై దృష్టి సారించాలని తెలిపారు, డ్రగ్స్ మరియు ఇతర మత్తు పదార్థాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు.

చదువుకోవడం వలన భవిష్యత్తు ఉన్నతంగా ఉంటుందని అన్నారు. పిల్లలను చదివించటానికి తల్లిదండ్రులు చేస్తున్న కష్టాన్ని మనసులో పెట్టుకొని చదువుపై శ్రద్ధ వహించాలని మరియు సామాజిక రుగ్మతల గురించి సెల్ఫోన్ కు ఎంత దూరం ఉంటే అంత మంచిది సెల్ ఫోన్ వల్ల ఎంత మంచి ఉందో అంత చెడు ఉంది దానికి అలవాటు పడి బానిసలు కావద్దు విద్యార్థి దశ చాలా కీలక కష్టపడే తత్వం కష్టపడి చదువుకోవడం చాలా ముఖ్యమని మహిళలను ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మరియు అవహేళనగా మాట్లాడిన వెంటనే డయల్ 100 లేదా సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ షీటీమ్ నెంబర్ 8712667434 నెంబర్ కు ఫోన్ చేసి సమాచారం అందించాలని సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు. మరియు నూతన చట్టాల గురించి నూతన చట్టాలలో మహిళల రక్షణకు పెద్దపీట వేయడం జరిగిందని తెలిపారు.

ఒకసారి ఏదైనా తప్పు చేసి పోలీసు కేసు నమోదు అయితే ప్రభుత్వ, ప్రైవేటు ఉద్యోగం కూడా రాదు.ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ ప్రభాకర్ రెడ్డి, మరియు అధ్యాపకులు సిద్దిపేట షీటీమ్ బృందం కిషన్, ఏఎస్ఐ, మహిళా కానిస్టేబుళ్లు మమత, వీణకుమారి, కానిస్టేబుళ్లు ప్రవీణ్, లక్ష్మీనారాయణ. విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను పరిశీలించిన ఏంపీఓ



అక్షరవిజేత,కంగ్టి : సంగారెడ్డి జిల్లా కంగ్టి మండల కేంద్రంలో జరగుతున్న పారిశుద్ధ్య పనులు సజావుగా సాగాలని కంగ్టి ఎంపిఓ సుభాష్ అన్నారు బుధవారం కంగ్టి గ్రామంలో జరుగుతున్న పారిశుద్ధ్య పనులను పరిశీలించారు. ప్రతి రోజు గ్రామాలలో ఉన్న పిచ్చి మొక్కలు మురికి కాలువలు ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తున్నామని తెలిపారు. గ్రామాలలో ప్రజలకు విష జ్వరాలు రాకుండా గ్రామాన్ని శుభ్రంగా ఉంచేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు విశా జ్వరాల వారిని పడకుండా ఉండేందుకు కృషి చేస్తున్నానని అన్నారు అందుకు ప్రజలు కూడా తమ పరిశీలన శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు

# శ్రీశైలం డ్యాం మూడు గేట్లు ఎత్తివేత



అక్షరవిజేత, శ్రీశైలం ప్రాజెక్ట్ : శ్రీశైలం జలాశయానికి పూర్తిస్థాయి నీటిమట్టానికి వరద నీరు చేరటంతో బుధవారం ఉదయం మూడు గేట్లు ఎత్తి నీటిని విడుదల చేశారు.జూరాల, సుంకేసుల ప్రాజెక్టుల నుంచి 2,51,863 క్యూసెక్కుల వరద నీరు వస్తోంది. మూడు గేట్లు పది అడుగుల మేరఎత్తి 84,087 క్యూసెక్కుల నీటిని నాగార్జునసాగర్ కు విడుదల చేశారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ జలవిద్యుత్ కేంద్రాల ఉత్పత్తి అనంతరం 68,708 క్యూసెక్కుల నీరు విడుదలవుతుంది.

# స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన పోలీసులు



అక్షర విజేత సిద్దిపేట : రాంగ్ సైడ్ డ్రైవింగ్ మీకు ప్రమాదకరం మరియు మీ ఎదురుగా వచ్చే వారికి మరింత ప్రమాదకరం. -రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై ఎం వి యాక్ట్ ప్రకారం కేసులు నమోదు చేస్తాం. -రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే తనిఖీలు నిర్వహించడం జరుగుతుంది. -ఒక రోడ్డు ప్రమాదంతో జీవితాన్నే మార్చేస్తుంది. -మరణం లేని కారణం ఒక్క రోడ్డు ప్రమాదం మాత్రమే.రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి.మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలి.నాలుగు చక్రాల వాహనదారులు తప్పకుండా సీట్ బెల్ట్ పెట్టుకోవాలి. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఏసిపి సుమన్ కుమార్, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం బుధవారం రోజు సిద్దిపేట పట్టణంలో రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. రోడ్డు ప్రమాదాల నివారణ గురించి స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నామని తెలిపారు. అందులో భాగంగా రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే 21 వాహనాలను సీజ్ చేయడం జరిగింది.

రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేయడంవల్ల చేసే వ్యక్తికి ప్రమాదం మరియు ఎదురుగా వచ్చే వ్యక్తి కూడా చాలా ప్రమాదమని రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసే వారిపై కఠినంగా వివరిస్తామని హెచ్చరించారు.ముందుకు వెళ్లి డివైడర్ వద్ద మలుపుకొని సరియైన మార్గంలో వెళితే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉండదని సూచించారు.రాంగ్ సైడ్ డ్రైవింగ్ చేసిన వాహన యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించి చట్ట ప్రకారం జరిమానా విధిస్తామని తెలిపారు.

మోటార్ సైకిల్ వాహనదారుదు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, నెంబర్ ప్లేట్ లేని వాహనదారులు అజాగ్రత్తగా, అతివేగంగా వాహనాలు నడుపుతునందున్న ప్రమాదం జరిగే అవకాశం ఉందని,నెంబర్ ప్లేట్ లేని వాహనాలను. సీజ్ చేస్తామని హెచ్చరించారు. మోటార్ సైకిల్ పై ముగ్గురు ప్రయాణించ వద్దని, వాహనం నడిపే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని, ప్రతి ఒక్కరూ వాహనానికి సంబంధించిన డాక్యుమెంట్స్ వెంబడి ఉంచుకోవాలని త్రిబుల్ రైడింగ్, మరియు రాష్ డ్రైవింగ్ చేయవద్దని సూచించారు.

మరియు మోటార్ సైకిల్ వాహన చోదకులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని హెల్మెట్ బరువుగా కాకుండా బాధ్యతగా భావించాలని, హెల్మెట్ మా శాసనం కాదు మీ సంక్షేమం, హెల్మెట్ ఒక వస్తువు కాదు ప్రాణాన్ని కాపాడే ఆయుధం, రోడ్ చిన్నదైనా పెద్దదైన, పడితే ప్రమాదమే ఆదమరిస్తే విషాదమైన ఎక్కడైనా ఎప్పుడైనా చిన్నవారైన పెద్దవారైనా ప్రమాదం పొంచి ఉన్నదని ఎవరికెరుక అందుకే ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు ప్రజలందరూ తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు.

రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడపాలని సూచించారు. నెంబర్ సరిగ్గా లేని వాహనాల పై కొంతమంది నేరస్తులు బండ్లపైన వచ్చి దొంగతనాలు చేయడం, మరియు చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. తరచుగా స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ గోపాల్ రెడ్డి, ఏఎస్ఐలు ఉమేష్, సదాశివరావు మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# నిరసన ప్రదర్శనలు జయప్రదం చేయండి



అక్షర విజేత,ప్యాపిలి: పాత పెన్షన్ పునరుద్ధరణ చేయాల్సిన ప్రభుత్వం సిపియస్ విధానాన్ని రద్దు చేయకుండా యూనిఫైడ్ పెన్షన్ స్కీమ్ అనే పేరుతో మరో కొత్త విధానాన్ని తీసుకురావడాన్ని యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నదని తక్షణమే దేశమంతటా పాత పెన్షన్ అమలుకు చర్యలు తీసుకోవాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు ఆగస్ట్ 30వ తేదీ అనగా శుక్రవారం సాయంత్రం 6 గంటలకు యుటిఎఫ్ డోన్ డివిజన్ ఆధ్వర్యంలో డోన్ పట్టణంలోని గాంధీ విగ్రహం ఎదుట నిరసన ప్రదర్శనలు చేపట్టడం జరుగుతున్నదని కావున ఎక్కువ సంఖ్యలో యుటిఎఫ్ కార్యకర్తలు ఉపాధ్యాయులు హాజరై నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పాఠశాల సమయం అనంతరం మండల పరిధిలోని ఏనుగుమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల శాఖ అధ్యక్షులు కృష్ణా నాయక్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపియస్ విధానం రద్దు చేయాలని పాత పెన్షన్ విధానం పునరుద్ధరణ చేయాలని వివిధ రాష్ట్రాల్లో ఆందోళనలు సాగుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం ఈ విధంగా యుపియస్ విధానాన్ని ముందుకు తీసుకొని రావడం తీవ్ర ఆక్షేపణీయం అని తెలిపారు.ఇంకా ఆయన మాట్లాడుతూ సిపియస్ విధానం కంటే మెరుగైన విధానం అంటూ కేంద్ర ప్రభుత్వం యుపియస్ విధానాన్ని తీసుకొని వచ్చి అంకెల గారడీ చేసిందని విమర్శించారు.

ఉద్యోగుల ఉపాధ్యాయుల వాటాతో సంబంధం లేకుండా అన్ని రకాల సదుపాయాలు ఉండే పాత పెన్షన్ కంటే మరే విధానం అంగీకారం కాదని తేల్చి చెప్పారు.సీనియర్ నాయకులు బొజ్జన్న మాట్లాడుతూ గత రాష్ట్ర ప్రభుత్వం 2022 ఏప్రిల్ నెలలో సిపియస్ స్థానములో జిపియస్ విధానాన్ని ముందుకు తీసుకొని వచ్చిందని దీన్ని యుటిఎఫ్ మరియు ఇతర ఉపాధ్యాయ సంఘాలు తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేశారు.ప్రస్తుత ప్రభుత్వం కూడా జిపియస్ అమలుకు ముందుకు వస్తే యుటిఎఫ్ తీవ్రంగా వ్యతిరేకించి నిరసన చేసిన ఫలితంగా తాత్కాలికంగా జిపియస్ చట్టాన్ని నిలుపుదల చేసిందని గుర్తు చేశారు.కార్పొరేట్ లకు,షేర్ మార్కెట్ మాయాజాలానికి ఉపయోగపడే సిపియస్,జిపియస్,యుపియస్ విధానాలను అమలు చేయడం ఆపి పాత పెన్షన్ విధానం అమలుకు చర్యలు తీసుకోవాలని కోరారు.ఈ సమావేశంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేష్,నాగ మద్దయ్య, సాలయ్య,నాగాంజనేయులు,లోకేశ్వరి,వాణి బాయి,సోనీ,మారతమ్మ,పాల్ తదితరులు పాల్గొన్నారు.

## సిద్దిపేటలో శ్రీచైతన్య పాఠశాలలో

# పీ.డీ.ఎస్.యు నాయకులు ధర్నా

**ప్రభుత్వ అనుమతి లేకుండా,అసంపూర్తిగా నిర్మాణం అయిన బిల్డింగ్ లో పాఠశాల,హాస్టల్ ఎలా నిర్వహిస్తారని నిలదీత.**



అక్షర విజేత సిద్దిపేట ప్రభుత్వ అనుమతి లేకుండా,అసంపూర్తిగా నిర్మాణం అయిన బిల్డింగ్ లో శ్రీచైతన్య పేరుతో పాఠశాల,హాస్టల్ ఎలా నిర్వహిస్తారని పీ.డీ.ఎస్.యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.వి.శ్రీకాంత్ మండిపడ్డారు. బుధవారం పీ.డీ.ఎస్.యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిద్దిపేట బైపాస్ రోడ్ లో ఇంకా నిర్మాణ దశలోనే ఉన్న ప్రైవేట్ బిల్డింగ్ లో నిర్వహిస్తున్న శ్రీచైతన్య పాఠశాలలో ధర్నా నిర్వహించారు.

యాజమాన్యాన్ని పాఠశాల గుర్తింపు పత్రాలు చూపించాలని నిలదీశారు. సిద్దిపేట ఏంఈఓ యాదవరెడ్డి కి ఫోన్ చేసి పూర్తిస్థాయి అనుమతులు లేక ముందు శ్రీచైతన్య పాఠశాల పేరిట ఇంత జరుగుతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు.తక్షణమే ఈ బిల్డింగ్ లో నుండి పాఠశాల హాస్టల్ ను తరలించాలని హెచ్చరించారు .అనుమతి లేనిదే పాఠశాల నిర్వహిస్తే చూస్తూ ఊరుకోబోమని ద్వజమెత్తారు.

ఫీజుల కోసం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడితే ఉపేక్షించమన్నారు.అదే విధంగా రంగాధాంపల్లి గ్రామ శివారులో చెరువు శిఖం భూమిలో (బఫర్ జోన్ లో) నిర్మాణం చేసిన పాఠశాలను హైడ్రా లో భాగంగా కూల్చి వేసేలా అధికారులను తక్షణమే జిల్లా కలెక్టర్ ఆదేశించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం శ్రీచైతన్య విద్యా సంస్థలలో ఫీజుల దోపిడీ పై ఈడి, సిబిఐ దర్యాప్తు సంస్థలతో విచారణ చేపట్టాలని అదే విధంగా శ్రీచైతన్య విద్యా సంస్థలలో విద్యార్థుల మరణాల పై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు.

2025-2026 విద్యా సంవత్సరంలో ఈ విద్యా సంస్థల్లో అడ్మిషన్లను నిలిపి వేసేలా విద్యా శాఖను రాష్ట్రముఖ్యమంత్రి ఆదేశించాలని కోరారు.ఈ కార్యక్రమంలో పీ.డీ.ఎస్.యు నేతలు యాదగిరి, సంపత్, పివైఎల్ జిల్లా అధ్యక్షుడు అనిల్ మరియు.విక్కి,రాజు,అనిల్,అజయ్,హరి ,నాగరాజు,శ్రీకాంత్,ప్రశాంత్,అనిల్ తదితరులు పాల్గొన్నారు

# సిద్దిపేటలో ప్రభుత్వ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి

**-యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ డిమాండ్.**

**-ప్రైవేట్ యూనివర్సిటీలో గుర్తింపును రద్దు చేయాలి.**




అక్షర విజేత సిద్దిపేట యు ఎస్ ఎఫ్ ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ సమావేశాన్ని సిద్దిపేట పట్టణంలో ప్రెస్ క్లబ్ లో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తాటికొండ రవి, మాదం తిరుపతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్ యూనివర్సిటీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయని పేర్కొన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా యూనివర్సిటీలు సర్టిఫికెట్ల కేంద్రంగా తయారయ్యాయని అన్నారు.

మల్లారెడ్డి, అనురాగ్ ఇలాంటి యూనివర్సిటీలు ప్రధానంగా డబ్బుల కోసమే విద్యార్థుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కనీస నిబంధనలు పాటించకుండా యూనివర్సిటీ నౌమ్స్ కూడా పాటించేటువంటి పరిస్థితి లేదు. ప్రభుత్వ యూనివర్సిటీలను బలోపేతం చేయాల్సినటువంటి ప్రభుత్వాలు యూనివర్సిటీలను నీరు కార్చే ప్రయత్నం చేయడం సరైనటువంటి కాదని ఈ సమావేశంలో చర్చించారు.

ఈ సమావేశంలో పలు తీర్మానాలు కూడా చేయడం జరిగింది. సిద్దిపేట జిల్లాకు ప్రభుత్వ యూనివర్సిటీని తక్షణమే ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో ప్రభుత్వ యూనివర్సిటీలలో వీసీ లను నియమించాలని, యూనివర్సిటీ విద్యను బలపర్చాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలి, ప్రైవేట్ యూనివర్సిటీ లపై చర్యలు తీసుకోవాలి, ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అధిక నిధులు కేటాయించాలి, మెడికల్ కాలేజీలలో అక్రమాలకు పాల్పడుతున్న ప్రైవేట్ మెడికల్ కాలేజీ లపై చర్యలు తీసుకోవాలి, రాష్ట్రంలో ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రధానంగా నారాయణ, చైతన్య విద్యా సమస్యలపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఫీజుల నియంత్రణ చట్టం చేయాలని పేర్కొన్నారు.

ఈ తీర్మానాలపై భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరిగిందని యుఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర కమిటీ, రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు తెలియజేశారు. ఈ రాష్ట్ర కమిటీ సమావేశంలో సిద్దిపేట జిల్లా కార్యదర్శి సీఎం,అధ్యక్షులు గుడికందుల రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరు వెంకటేశ్వర్లు, సందీప్, నాగేష్ ,తిరుపతి, సహాయ కార్యదర్శిలు రంగస్వామి, సూరి ,తిరుపతి, గణేష్ ,వెంకటేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు శేఖర్, రవి, అల్తాఫ్, రాకేష్, రాజేష్, సౌభన్, రేణుక, మౌనిక, హసీనా లతోపాటు వివిధ జిల్లాల రాష్ట్ర కమిటీ సభ్యులు, జిల్లా నాయకులు రామస్వామి, వినయ్, శ్రావణ్, హేమంత్, తదితరులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

# అట్టహాసంగా ప్రెస్ క్లబ్ కార్యాలయ ప్రారంభోత్సవం





అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి పట్టణంలో బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ కార్యాలయం అట్టహాసంగా ప్రారంభం అయింది. మున్సిపల్ చైర్మన్ జక్కుల శ్వేతా ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ జర్నలిస్టు వృత్తి కత్తి మీద సాము లాంటిది అని, జర్నలిస్టు బాధ్యతతో పనిచేస్తేనే నిజాలు బయటకు వస్తాయని ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా విలేకరులు పనిచేస్తారని అన్నారు. ప్రతినిత్యం ప్రజా సమస్యలపై సృజనాత్మక స్టోరీలను అందిస్తూ మరుగున పడ్డ నిజాలను బయటకు తీయడం ఒక్క పాత్రికేయ వృత్తిలో ఉన్న వారికి మాత్రమే సాధ్యమని అలాంటి విలేకరులు తమ కార్యాలయాన్ని ప్రారంభించుకోవడం సంతోషకరమైన విషయం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బొడ్డు నారాయణ, నెల్లి శ్రీలత రమేష్, కెమిశెట్టి సరిత, గెల్లి రాజలింగు యాదవ్, దామెర శ్రీనివాస్, తాళ్ల గురజాల సర్కిల్ ఇన్స్పెక్టర్ అబ్జాలుద్దీన్, రిటైర్డ్ అడిషనల్ ఎస్పీ పులియాల రవికుమార్, కాంగ్రెస్ నాయకులు ముచ్చర్ల మల్లయ్య, శ్రీధర్, శ్రీనివాస్, బండి రాము, రామగిరి శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్ చింతపండు శ్రీనివాస్, సిపిఐ నాయకులు చిప్ప నరసయ్య, రామడుగు లక్ష్మణ్, ఎం వెంకటస్వామి, ఆడెపు రాజమౌళి, రత్నం రాజన్న. రత్నం ఐలయ్య, బొంతల లక్ష్మీనారాయణ, మాజీ కౌన్సిలర్ బొల్లం పూర్ణిమ, ఎన్సిపి నాయకులు మద్దెల శ్రీనివాస్, వివిధ పార్టీలకు చెందిన నాయకులు విలేకరులు, తదితరులు పాల్గొన్నారు.

# దెగుల్ వాడి లో పాడుబడ్డ ఇంట్లో భారీ కొండచిలువ ప్రత్యక్షం భయాందోళనలో గ్రామ ప్రజలు



అక్షరవిజేత,కంగ్టి : సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని దెగుల్ వాడి గ్రామంలో రాత్రి సమయంలో బ్రాహ్మణ గల్లీలో ఒక పాడుబడ్డ ఇంట్లో కి పెద్ద కొండా చిలువ పాము కనిపించడం తో అక్కడ ప్రజలు భయాందోళనకి గురయ్యారు ఇప్పటి వరకు ఎప్పుడు కూడా ఊరిలోకి ఇలాంటి పాము రాలేదు.ఇంత పెద్ద కొండ చిలువ ఊరిలోకి రావడం తో గ్రామంలోని ప్రజలు పెద్దలు పిల్లలు రాత్రి సమయం లో తిరగాలంటే భయపడుతున్నారు అందరు అప్రమత్తంగా ఉండాలని గల్లీ వాసులు అనుకుంటున్నారు పాము నీ రాఘవేంద్ర కులకర్ణి , నాగనాథ్ రెడ్డి మరియు నాగిరెడ్డి ప్రత్యక్షంగా చూసి గ్రామ ప్రజలకు తెలిపారు.

సంగారెడ్డి జిల్లాలోని నారాయణఖేడ్ నియోజకవర్గం కంగ్టి మండల పరిధిలోని దెగుల్ వాడి గ్రామంలో రాత్రి సమయంలో బ్రాహ్మణ గల్లీలో ఒక పాడుబడ్డ ఇంట్లో కి పెద్ద కొండా చిలువ పాము కనిపించడం తో అక్కడ ప్రజలు భయాందోళనకి గురయ్యారు ఇప్పటి వరకు ఎప్పుడు కూడా ఊరిలోకి ఇలాంటి పాము రాలేదు.ఇంత పెద్ద కొండ చిలువ ఊరిలోకి రావడం తో గ్రామంలోని ప్రజలు పెద్దలు పిల్లలు రాత్రి సమయం లో తిరగాలంటే భయపడుతున్నారు అందరు అప్రమత్తంగా ఉండాలని గల్లీ వాసులు అనుకుంటున్నారు పాము నీ రాఘవేంద్ర కులకర్ణి , నాగనాథ్ రెడ్డి మరియు నాగిరెడ్డి ప్రత్యక్షంగా చూసి గ్రామ ప్రజలకు తెలిపారు.

# వీధి కుక్కల దాడిలో గాయపడిన గ్రామపంచాయతీ కార్మికుడు

**-వీధి కుక్కలను చూసి భయభ్రాంతులకు గురవుతున్న చిన్నపిల్లలు ఆడవారు వృద్ధులు...**

**-వీధి కుక్కల దాడులు ఎన్ని జరిగినా పట్టించుకోని సంబంధిత అధికారులు...**

**-కుక్కల దాడి నుంచి కాపాడేది ఎవరు...**



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి గ్రామపంచాయతీ కార్మికుడి పై వీధి కుక్కలు దాడి చేసిన సంఘటన మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలంలోని చీకటాయపాలెం గ్రామంలో చోటుచేసుకుంది... ఏల్పుకొండ శ్రీను , వయస్సు (38)సం... అనే యువకుడు పై వీధి కుక్కలు దాడి చేశాయి... గ్రామపంచాయతీ పనులలో భాగంగా గ్రామంలోని సైడ్ కాలువలు శుభ్రం చేస్తుండగా వెనుక నుండి వీధి కుక్కలు ఒక్కసారిగా మీద పడి తొడపై కరిచాయి... పక్కనే ఉన్న తోటి కార్మికులు కట్టలతో బెదిరించడం వల్ల అక్కడి నుండి కుక్కలు వెళ్లిపోయాయి... వెంటనే తొర్రూర్ పట్టణ కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పటల్ కి తీసుకువెళ్లి చికిత్సను అందించారు... ఇలాంటి వీధి కుక్కల దాడులు ఎన్నో జరిగి ప్రాణాలు కోల్పోయిన సంఘటన కూడా ఉన్నాయి... చిన్నపిల్లలపై ఆడవారిపై వృద్ధులపై దాడి చేసిన సంఘటనను వివిధ పత్రికల్లో న్యూస్ ఛానల్ లో ప్రచురించిన కూడా సంబంధిత అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారని ప్రజలు వాపోతున్నారు... రోజురోజుకీ వీధి కుక్కలు పేరుగుతూనే ఉన్నాయి, వీటిని నియంత్రించే వారు ఎవరు ...? అని సామాన్య ప్రజలు వాపోతున్నారు... ఇకనైనా వీధి కుక్కలను అరికట్టి తమ ప్రాణాలు కాపాడాలని సంబంధిత అధికారులను కోరుతున్నారు...

# 30 పడకల హాస్పిటల్ ని... 100 పడకల హాస్పిటల్ చేసేది ఎప్పుడు

**-30 పడకల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వసతుల కరువు**

**-తొర్రూరు గవర్నమెంట్ హాస్పిటల్ లో 24 గంటల సర్వీస్ అందేది ఏప్పుడు**

**-గవర్నమెంట్ హాస్పిటల్ లో కనీస ఇక్యుమెంట్స్ లేక... ప్రవేట్ హాస్పిటల్ లు లక్షలు కూడా పెట్టుకుంటున్నారు**

**-పేద ప్రజలకు వైద్యం అందేనా**

**-సీజనల్ వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ప్రజలు**




అక్షర విజేత :మహబూబాబాద్ ప్రతినిధి గవర్నమెంట్ హాస్పిటల్ లో కనీస ఇక్యుమెంట్స్ లేకపోవడం వలన ప్రజలకు సరైన వైద్యం అందించడం లేదని స్థానికులు చర్చించుకుంటున్న సంఘటన తొర్రూరు లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చోటుచేసుకుంది.మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం 30 పడకల ఆసుపత్రిగా చెప్పుకోవడమే తప్ప...కనీసం 10 పడకల ఇక్యుమెంట్స్ కూడా లేకపోవడం గమనార్హం. తొర్రూరు మండల కేంద్రంలో దాదాపు సుమారుగా 50 వేల పై చిలుకు ఉన్న జనాభాకు సరైన గవర్నమెంట్ హాస్పిటల్ లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని బాధితులు, స్థానికులు చెప్పుకొస్తున్నారు.గర్భిణీ స్త్రీలు పురిటినొప్పులతో హాస్పిటల్ ని సందర్శించగా నర్మల్ డెలివరీ అయితే తప్ప... ఆపరేషన్ చేయట్లేదని స్థానికులు చెప్పుకొచ్చారు. ఈ విషయంపై మీడియా మిత్రులు హాస్పిటల్ నీ సందర్శించి డాక్టర్లను వివరణ కోరగా ఆపరేషన్ థియేటర్ ఉన్నా కూడా లేనట్టే అని చెప్పుకొచ్చారు. సరైన ఇంక్యుమెంట్స్ లేక ఆపరేషన్లు చేయలేకపోతున్నామని డాక్టర్లు అన్నారు. గర్భిణీ స్త్రీలు, యాక్సిడెంట్ కేసులు, డయాలసిస్, క్యాన్సర్, డెంగ్యూ జ్వరం, సీజనల్ వ్యాధులు ఇలాంటి చాలా రకాల వ్యాధులతో గవర్నమెంట్ హాస్పిటల్ నీ సందర్శించగా ఎలాంటి ఇక్యుమెంట్స్ లేక దాదాపు 50 శాతం మందిని మహబూబాబాద్, వరంగల్, ఖమ్మం జిల్లాలలో ఉన్న హాస్పిటల్ కి రెఫర్ చేయడం వలన సుమారు 50 నుండి 70 కిలోమీటర్ల దూరం ఉన్నందువలన అంత దూరం ప్రయాణించే లోపు ప్రాణాలు ఉంటాయో పోతాయో తెలియక ప్రవేట్ హాస్పిటల్ ని సందర్శించడం వలన ప్రైవేట్ హాస్పిటల్ యాజమాన్యాలు సొమ్మును కూడా పెట్టుకుంటూ అమాయకపు ప్రజల దగ్గర డబ్బులు దండిగా తీసుకుంటూ లక్షలు కూడా పెట్టుకుంటున్న కూడా డివిజన్ కేంద్రమైనటువంటి తొర్రూరు పట్టణ కేంద్రంలో గవర్నమెంట్ హాస్పిటల్ లో కనీస వసతులు ఏర్పాటు చేయకపోవడం గమనర్హం. ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి ఇలాంటి పేద ప్రజలను పీడిస్తున్న వారిపై చర్యలు తీసుకొని పేద ప్రజలకు వైద్యం అందేలా 100 పడకల గవర్నమెంట్ హాస్పటల్ ని నిర్మించాలని స్థానికులు కోరుతున్నారు.

## 30-09-2023 వంద పడకల ఆసుపత్రి మంజూరు

గత 11 నెలల క్రితం వంద పడకల ఆసుపత్రినీ మంజూరు చేసి ఇప్పటివరకు హాస్పటల్ కి సరైన స్థలం కేటాయించకపోవడం గమనర్హం. ఇప్పటికైనా సరైన స్థలం కేటాయించి 100 పడకల ఆసుపత్రిని నిర్మించి పేద ప్రజలకు వైద్యం అందేలా చూడాలని, ఇబ్బంది పడుతున్న ప్రజలను ఆదుకోవాలని, ప్రవేట్ హాస్పిటల్ లో డబ్బులు పెట్టలేక ప్రాణాలు కోల్పోతున్నా అమాయకపు ప్రజలను కాపాడాలని బాధితులు, రోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఇప్పటికైనా 100 పడకల హాస్పిటల్ పై శ్రద్ధ పెట్టి పేద ప్రజలకు త్వరగా వైద్యం అందించే విధంగా ఏర్పాటు చేయాలని స్థానికులు, రోగులు, బాధితులు చెప్పుకొస్తున్నారు.

## టికెట్ రాయితీ లేకుండా జర్నలిస్టులకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలి-రవాణా శాఖ మంత్రికి వినతిపత్రం



అక్షర విజేత వేములవాడ రాష్ట్రంలోని అక్రిడేటెడ్ జర్నలిస్టులందరికీ ఎలాంటి టికెట్ రాయితీ లేకుండా రాష్ట్రవ్యాప్తంగా అన్ని రకాల ఆర్టీసీ బస్సు సర్వీసులలో ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించాలని రాష్ట్ర రవాణా మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ లకు తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం టియూడబ్ల్యూజే (ఐ జేయు) రాజన్న సిరిసిల్ల జిల్లా యూనియన్ పక్షాన జిల్లా అధ్యక్షుడు దండి సంతోష్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దాసరి దేవేందర్, వేములవాడ ప్రెస్ క్లబ్ ప్రెసిడెంట్ పుట్టపాక లక్ష్మణ్ లు వినతి పత్రం సమర్పించారు.బుధవారం వేములవాడ పట్టణంలోని ప్రెస్ క్లబ్ ను మంత్రి పొన్నం,విప్ ఆది శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు వారికి ఆత్మీయ సన్మానం చేసి సత్కరించారు. ప్రెస్ క్లబ్ భవన నిర్మాణానికి 10 లక్షల రూపాయల నిధులను మంజూరు చేయాలని క్లబ్ అధ్యక్షులు పుట్టపాక లక్ష్మణ్, కార్యదర్శి మహేష్ ఒక వినతిపత్రం సమర్పించారు.దీనిపై మంత్రి పొన్నం ప్రభాకర్ సానుకూలంగా స్పందించి...ఆ దిశగా చర్యలు హామీ ఇచ్చారు.వేములవాడ ప్రెస్ క్లబ్ వ్యవస్థాపకులు రేగుల దేవేందర్, ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షులు ప్రశాంత్, సంయుక్త కార్యదర్శి సంపత్, కోశాధికారి నరేష్, సభ్యులు ఉల్లందుల మల్లేశం,పవన్ కుమార్, సాయిబాబా,గుడిసె కిషన్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ తూపకారి శ్రీనివాస్, స్పోర్ట్స్ అండ్ కల్చరల్ కార్యదర్శి కొత్త హరిబాబు జర్నలిస్టులు జనార్ధన్,కలీం పాషా, అమరగొండ కిషన్, బుజ్జన్న ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## సీఐటీయూ లో చేరిన కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ కార్మికులు



అక్షర విజేత, మంచిర్యాల ప్రతినిధి: బెల్లంపల్లి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో విధులు నిర్వహిస్తున్న వివిధ విభాగాలకు చెందిన కాంట్రాక్టర్, ఔట్ సోర్సింగ్ కార్మికులు బుధవారం సీఐటీయూలో చేరారు. కార్యక్రమంలో సీఐటీయూ మాజీ జిల్లా కార్యదర్శి సంకె రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులకు ఉద్యోగ భద్రత, కనీస వేతనాలు కల్పించాలని ప్రభుత్వాన్ని కోరారు. అదేవిధంగా గత ఆరు నెలలుగా కార్మికులకు వేతనాలు రాకపోవడం మూలంగా కార్మికులు వారి కుటుంబ సభ్యులు అర్ధాకలితో అలమటిస్తున్నారన్నారు. సదరు కాంట్రాక్టర్ ను సంప్రదిస్తే ప్రభుత్వం బిల్లులు మంజూరు చెయ్యకపోవడం వల్లె కార్మికులకు వేతనాలు చెల్లించలేదని అన్నారని తెలిపారు. రోగులకు సేవలు చేసే కార్మికులకు వేతనాలు చెల్లించకపోవడం వలన వారి పిల్లలను చదివిపించుకునే పరిస్థితి లేకుండా పోయిందన్నారు. ఇప్పటికే వివిధ కాలేజీలలో సీట్లు వచ్చిన విద్యార్థులను చేర్పించడం కోసం డబ్బులు లేక ఇంటి వద్దనే ఉండిపోవడం జరిగిందన్నారు. కార్మికుల కుటుంబ సభ్యుల శ్రేయస్సు కోసం ప్రభుత్వం, అధికారులు జోక్యం చేసుకొని పెండింగ్ లో ఉన్న ఆరు నెలల వేతనాలు చెల్లించుటకు తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## రాష్ట్రంలో హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలి

**-అంటువ్యాధులు, విష జ్వరాల భారి నుండి ప్రజలను రక్షించాలి**

**-తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యండి.యాకూబ్**



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి తెలంగాణ రాష్ట్రంలో అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలి ప్రజలు రోగాల బారిన పడుతున్నారని వాటి నివారణకు చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని అందువల్ల తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే హెల్త్ ఎమర్జెన్సీ ప్రకటించాలని మహబూబాబాద్ జిల్లా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు యండి.యాకూబ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షుడు యాకూబ్ పాల్గొని మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాల మూలంగా ప్రజలు టైఫాయిడ్, చికెన్ గునియా, డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు విషజ్వరాల బారినపడి ఇబ్బందులు పడుతుంటే వాటిని పరిష్కరించ వలసిన రాష్ట్ర ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తుందని ఆరోపించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో మందుల, డాక్టర్ల, సిబ్బంది కొరత తీవ్రంగా ఉందన్నారు. ప్రతి ఇంట్లో ఒకరు జ్వరంతో అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విషజ్వరాలు, అంటువ్యాధులు భారి నుండి ప్రజలను రక్షించడంలో వైద్య, ఆరోగ్యశాఖ పూర్తిగా విఫలం అయ్యిందని విమర్శించారు. అంటువ్యాధులు, విషజ్వరాలు ప్రబలకుండా ఉండేందుకు అన్ని పట్టణాలు, గ్రామాలలో పారిశుద్ధ్య చర్యలు వేగవంతం చేసి దోమల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. పీహెచ్సీ సెంటర్లలో 24గంటలు వైద్యం అందేలా చూడాలన్నారు. అన్ని గ్రామాలలో వైద్య, ఆరోగ్య సిబ్బందిని పంపించి సంచార వైద్య బృందాల ద్వారా ప్రజలందరికీ వైద్యం అందేలా చర్యలు చేపట్టాలని కోరారు. అన్ని గ్రామాలకు పారిశుద్ధ్య నిధులు కేటాయించి వ్యాధులు ప్రబలకుండా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆసుపత్రులలో ఖాళీగా ఉన్న డాక్టర్, స్టాఫ్ నర్స్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని కోరారు. అన్ని జిల్లా కేంద్రాలలోని ఆస్పత్రులలో, పిహెచ్సి సెంటర్లలో డెంగ్యూ నిర్ధారణ కిట్లను ఏర్పాటు చేయాలని కోరారు. డెంగ్యూ వ్యాధి వల్ల మృతి చెందిన కుటుంబాలకు 10లక్షల రూపాయల ఎక్స్-గ్రేషియా చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## అందమైన చేతిరాత అందరికి సాధ్యమే



అక్షర విజేత కొండపాక (కుక్కునూరు పల్లి) కుకునూరుపల్లి మండలం చిన్నకిష్టపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అందమైన చేతిరాత అందరికి సాధ్యమే అనే కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో చేతిరాత నిపుణులు ఎజాస్ అహ్మద్ గారి ఆధ్వర్యంలో అందమైన చేతిరాత శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో చేతిరాత నిపుణులు ఎజస్ అహ్మద్ మాట్లాడుతూ రాతవల్ల మనసు, శరీరం తేలిక పడతాయి. మన రాత బాగుంటే మనుగడ బాగుంటుంది. మనిషి హృదయం సౌందర్యానికి దర్పణం చేతిరాత. చేతిరాతతో కొన్ని వ్యాధులకు కూడా ఉపశమనం లభిస్తుంది అని తెలియ జేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చెన్న శ్రీనివాస్ మాట్లాడుతూ చేతిరాతను బట్టి ప్రవర్తనను, ఆలోచనల్ని అంచనా వేయొచ్చు. విద్య అనే నాణానికి చదవటం వ్రాయటం అనేవి బొమ్మ బొరుసులాంటివి అని ప్రధానోపాధ్యాయులు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, కాంప్లెక్స్ పరిదిలోని 4, 5వ తరగతి విద్యార్థులు, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో 11 మందికి రూ.14.500/-వేల రూపాయలు జరిమానా

అక్షర విజేత సిద్దిపేట సిద్ధిపేట ట్రాఫిక్ సీఐ ప్రవీణ్ కుమార్, సిబ్బందితో గత కొన్ని రోజుల క్రితం సిద్దిపేట పట్టణంలో నర్సాపూర్ చౌరస్తా, ఎంపీడీవో ఆఫీస్ చౌరస్తా, చౌరస్తాలలో మరియు రాజీవ్ రహదారిపై వాహనాలు తనిఖీ చేయగా, 11, మంది వ్యక్తులు మద్యం సేవించి వాహనాలు నడుపుతుండగా పట్టుకొని బ్రీత్ ఎనలైజర్ తో తనిఖీ చేయగా మద్యం సేవించి ఉన్నారని రిపోర్టు రాగా బుధవారం రోజు సిద్దిపేట స్పెషల్ సెకండ్ క్లాస్ జ్యుడిషియల్ మెజిస్ట్రేట్ కాంతారావు, న్యాయమూర్తి ముందు హాజరుపరచగా విచారణ చేసి 11 మందికి ? 14,500/-వేల రూపాయల జరిమాన విధించారు

ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిఐ ప్రవీణ్ కుమార్, మాట్లాడుతూ మద్యం సేవించి వాహనాలు నడవదని, మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు పాటించే వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణ గురించి మాత్రమే ప్రతిరోజు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్ట్ నిర్వహించడం జరుగుతుందన్నారు.

## రైతు అభివృద్ధి సాధించినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి బుధవారం శ్రీ వెంకట సాయి రైతు ఉత్పత్తిదారుల సంస్థ ప్రారంభోత్సవం సందర్బంగా పెంబి మండల కేంద్రానికి వచ్చిన జిల్లా కలెక్టర్ కు మహిళలు, రైతులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జ్యోతి వెలిగించి, రైతు తో రిబ్బన్ కట్ చేయించి సంస్థ కార్యాలయాన్ని కలెక్టర్ ప్రారంభించారు. సంస్థ కార్యకలాపాలు, ఎరువులు, విత్తనాల సరఫరా, పంటల దిగుబడి, మార్కెటింగ్ సౌకర్యాలపై జిల్లా వ్యవసాయ అధికారి అంజి ప్రసాద్ కలెక్టర్ కు వివరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ, ఆధునిక వ్యవసాయ పద్ధతులతో పంటలు సాగు చేసి, రైతులు అధిక దిగుబడులు సాధించాలని అన్నారు. రైతులు అభివృద్ధి చెందినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని తెలిపారు. మారుమూల ప్రాంతమైన పెంబి మండల కేంద్రంలో 350 మంది రైతుల సమిష్టి కృషితో ఉత్పత్తిదారుల సంస్థను స్థాపించడం అభినందనీయమని అన్నారు. ఈ సంస్థ ద్వారా 10 గ్రామపంచాయతీలలోని 18 హెబిటేషన్లలో దాదాపు 4 వేల మంది రైతులకు ఉపయోగపడుతుందని అన్నారు. సంస్థకు అవసరమైన వసతులు కల్పించడంతోపాటు రైతుల అభివృద్ధికి వ్యవసాయ శాఖ అధికారులు సలహాలు సూచనలు అందించాలని ఆదేశించారు. సంస్థలో మహిళ రైతుల భాగస్వామ్యం పెంచేలా కృషి చేయాలనీ సూచించారు. సంస్థ అభివృద్ధికి జిల్లా యంత్రాంగం పూర్తి సహాయ సహకారాలు అందిస్తుందని, రైతులు అవకాశాలను సద్విని యోగం చేసుకొని లాభాలు సాధించాలని కోరారు. ప్రతి 3 నెలలకు ఒకసారి సంస్థ పురోగతిని పరిశీలించి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. అంతకుముందు సంస్థ అధ్యక్షులు రామేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, రైతుల మేలు కోసం మారుమూల ప్రాంతంలో 350 మంది సభ్యులతో సంస్థను ఏర్పాటు చేయడం జరిగింది తెలిపారు. భవిష్యత్తులో సంస్థ అభివృద్ధికి చేపట్టనున్న కార్యకలాపాలను ఆయన వివరించారు. అనంతరం మహిళా సభ్యురాలు సోంబాయిని కలెక్టర్ శాలువా తో సన్మానించారు. కలెక్టర్ బొమ్మ గీసిన నవిత చిత్రపటాన్ని, మోహన్ అనే రైతు నాగలిని కలెక్టర్ కు బహుకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ విజయలక్ష్మి, నాబార్డ్ డిడి వీరభద్రుడు, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి రమణ, తాహసిల్దార్ లక్ష్మణ్, ఎంపీడీవో రమాకాంత్, అధికారులు, రైతులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## ఆన్ లైన్ బెట్టింగ్ లో ఆర్థికంగా నష్టపోయిన సదరు వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్య



అక్షర విజేత జైనూర్ ఆన్ లైన్ బెట్టింగ్ లో ఆర్థికంగా నష్టపోయిన సదరు వ్యక్తి మద్యానికి బానిసై ఆత్మహత్య చేసుకున్న ఘటన జైనూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. జైనూర్ ఎస్సై సాగర్ తెలిపిన వివరాల ప్రకారం... ఇచ్చోడ మండలం నర్సాపూర్ గ్రామానికి చెందిన గుగ్గె కిరణ్ (26) అనే వ్యక్తి గత 5సంవత్సరాల నుండి వ్యాపార నిమిత్తం కోసం కెరమెరి మండలానికి వెళ్లి అక్కడే నివాసం ఉంటున్నాడు.అతనికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు.గత రెండు సంవత్సరాల నుండి ఆన్లైన్ బెట్టింగ్లు ఆడుతూ ఉండేవాడు. దీంతో ఆన్లైన్ బెట్టింగ్లో తీవ్రంగా నష్టపోయాడు. అప్పుల బాధ భరించలేక మద్యానికి బానిసైయ్యాడు. ఈనెల 21న కిరణ్ ఇంటి నుండి ద్విచక్ర వాహనం ఫైనాన్స్ డబ్బులు కట్టడానికి అదిలాబాద్ వెళ్తా అనీ చెప్పి ఇంటి నుండి బయలుదేరాడు. అదే రోజు సాయంత్రం నాలుగు గంటలకు కిరణ్ తన భార్య శీతల్ కు ఫోన్ చేసి జైనూర్ మండలంలోని కాశీ పటేల్ గూడా సమీపంలో పురుగుమందు తాగి ఉన్నాను అని చెప్పడంతో ఆమె భార్య శీతల్ వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు దీంతో కుటుంబ సభ్యులు అక్కడికి చేరుకొని కిరణ్ ను వెంటనే జైనూర్ ఆసుపత్రికి తరలించారు. అక్కడినుండి మెరుగైన వైద్యం కోసం ఆదిలాబాద్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. రిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందినట్లు అక్కడి వైద్యులు నిర్ధారించారు. దీంతో మృతుడి భార్య శీతల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు జైనూర్ ఎస్సై సాగర్ తెలిపారు..

## ఉమ్రహ్ యాత్రికుడికి ఘన స్వాగతం పలికిన శ్రీ గజానంద్ నాయక్ గారు



**అక్షర విజేత జైనూర్** ముస్లింల పవిత్ర స్థలం ఉమ్రహ్ యాత్రను విజయవంతంగా ముగించుకుని తిరిగి వచ్చిన హెడ్ కానిస్టేబుల్ అఫ్సర్ గారిని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి శ్రీ గజానంద్ నాయక్ గారు ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. పుణ్యక్షేత్రాల సందర్శన మరియు దైవచింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ఆయనతో పాటు పంచాయతీ రాజ్ DE ఆడే ధర్మేందర్ ఉన్నారు.

## ఎల్లమ్మ తల్లి గుడి నిర్మాణానికి భూమి పూజ



**అక్షర విజేత కొండపాక** కుకునూర్ పల్లి మండలం చిన్న కిష్టాపూర్ గ్రామం లో గౌడ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా నిర్మిస్తున్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయానికి భూమి పూజ కార్యక్రమం బుధవారం నాడు నిర్వహించారు. ఈ కార్యక్రమం లో గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ బస్సుకు తృటిలో తప్పిన పెను ప్రమాదం ప్రయాణికులు సురక్షితం



**అక్షర విజేత, దేవరపల్లి,** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం చిన్నాయిగూడెం గ్రామంలో బుధవారం నిడదవోలు నుంచి జంగారెడ్డిగూడెం వెళ్లే ఆర్టీసీ బస్సు అదుపుతప్పి పెద్ద గోతి లోకి దూసుకు వెళ్ళింది. బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. దీంతో ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**అక్షర విజేత కొండపాక (కుక్కునూరు పల్లి)** అనారోగ్యంతో మృతి చెందిన కనకరాజు గౌడ్ కుటుంబానికి దహన సంస్కారాలు నిమిత్తం పలువురు ఆర్థిక సహాయం అందజేశారు. కుకునూరు పల్లి మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన ముష్ణం కనకరాజు గౌడ్ అనారోగ్యంతో మృతి చెందాడు . విషయం తెలుసుకుని కుకునూరు పల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు విరుపాక శ్రీనివాస్ రెడ్డి 5,000/-రూపాయలు కోనాయిపల్లి మాజీ సర్పంచ్ మిట్టపల్లి బుషి 6,000/-రూపాయలు వారి కుటుంబానికి ఇచ్చారు . ఈ కార్యక్రమంలో పిట్ల రమేష్, ముష్ణం ఉపేందర్ గౌడ్, నాయని అంజయ్య, మిట్టపల్లి కృష్ణ, కంచి కరుణాకర్, ముచ్చర్ల నరేష్ యాదవ్ తదితరులు ఉన్నారు

## శ్రీ బోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం...

### పాల్గొన్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు పులిమామిడి



**అక్షర విజేత సంగారెడ్డి** సదాశివపేట పట్టణ సమీపంలో గల శ్రీమార్కండేయ కాలనీలో నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీబోరంచ పోచమ్మ తల్లి విగ్రహ ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజా నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా గణపతి పూజ, అగ్ని ప్రతిష్ట, ముఖ్యదేవత ఆవాహనం, యంత్ర ప్రతిష్ట, యజ్ఞం, పూర్ణాహుతి తదుపరి తీర్థప్రసాదాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గంగారం, సిద్దిరాములు, శ్యామ్ రావు, మల్లప్ప, చంద్ర మౌళి, రామ్ చందర్, మనోహర్, సురేష్, హరికృష్ణ, రాము, నర్సింహా, వీరేశం, అరుణ్ కుమార్, సాయన్న, రాజు, ఈశ్వరయ్య, సదానందం, నరేష్, మధు మరియు పిఎంఆర్ యువసేన నాయకులు రాగం అనిల్ , తాలెల్మ రాము, మనోజ్, అఖిల్ , సోమశంకర్ , నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద పిల్లలకు నాణ్యమైన విద్య అందించే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోంది : జిల్లా మైనారిటీ శాఖ అధికారి రమాదేవి



**అక్షర విజేత జైనూర్** జైనూర్ మండల కేంద్రంలో ఉన్న మైనారిటీ గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం ద్వారా సరఫరా అయిన కిట్స్ అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివితేనే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వసతులను సద్వినియోగించుకొని ఉన్నత చదువుల్లో రాణించాలన్నారు. అప్పుడే ప్రభుత్వం, పోషకుల లక్ష్యం నెరవేరుతుందని, అదేవిధంగా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందన్నారు. కార్యక్రమానికి వచ్చిన అతిథులకు పాఠశాల నిర్వాహకులు శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా RLC పుష్పలత, మైనర్ ఇరిగేషన్ శాఖ ఈ ఈ గుణవంత్ రావు, ఎంపీడీవో ప్రవీణ్, తహసిల్దార్ తిరుపతి, కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ జిల్లా చైర్మన్ కుడిమెత విశ్వనాథ్, సన్ రైస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు షేక్ జమీల్, మాజీ మండల కో ఆప్షన్ సభ్యుడు ఫెరోస్ ఖాన్, దళిత హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు శేఖర్, పాఠశాల ప్రిన్సిపాల్ మల్లేశ్వరి, గ్రామ పెద్దలు మర్సుకొల సుదర్శన్, తోఫిక్ , పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## దాతల కోసం ఎదురు చూస్తున్నా గిరిజన బిడ్డ




**అక్షరవిజేత బయ్యారం** మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం జగ్న తండా తండ్రి ఏమో కానిస్టేబుల్ ట్రాఫిక్ విభాగంలో హనుమకొండ కేంద్రంగా పని చేస్తూ వుంటాడు,ఇద్దరు కొడుకుల్లో పూర్ణ చరణ్ తేజ్ రెండవ కుమారుడు17 బైపీసీ మొదటి సంవత్సరం ఎస్ ఆర్ కాలేజీ హంటర్ రోడ్ హనుమకొండ గత కొన్ని రోజులుగా బాబు అనారోగ్యం కారణంగా హాస్పటల్ జాయిన్ అయ్యాడు,పరీక్షలు చేయగా ఊపిరితిత్తుల సమస్య వుందని డాక్టర్లు గుర్తించి అవి పూర్తిగా పాడైనట్లు చెప్పారు.వెంటనే ఊపిరితిత్తుల మార్పిడి చేయాల్సి ఉంటుందనీ లేదంటే బాబు దక్కడం కష్టమని తేల్చేశారు.ఊపిరితిత్తుల మార్పిడికి అయ్యే ఖర్చు70లక్షలు అవుతుందనీ హైదరాబాద్ లోని కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం చెప్పడం జరిగింది.ఆ తండ్రి చిన్న కానిస్టేబుల్ మాత్రమే ఇప్పటికిప్పుడు వాలంటరీ రిటైర్మెంట్ తీసుకున్న అంత డబ్బు రాదు,ఆస్తి మొత్తం అమ్మిన కూడా అంతా మనీ సమకూరదు,హాస్పటల్ నుంచి ఇంపాక్ట్ గురు అనే స్వచ్ఛంద సంస్థ వాళ్ళు క్రౌడ్ ఫండింగ్ ఆల్రెడీ మొదలు పెట్టారు,పోలీస్ డిపార్ట్మెంట్ నుంచి ఆ బాబుకి దాదాపుగా35లక్షల రూపాయలు సమకూర్చే పనిలో ఉన్నారు.కొంత వాళ్ల దగ్గరున్న ఆస్తులు అమ్ముతున్నారు,కొంత వరకు మనం కూడా తలో చెయ్యి వేద్దాం ఆ పిల్లాడిని బతికిస్తే ఈ సమాజానికి మంచి డాక్టర్ నీ అందించిన వాళ్ళం అవుతాము,పార్టీలకతీతంగా అందరం సహాయ పడదాం,మనకు తెలిసిన ప్రతి ఒక్కరికీ అడుగుదాం.మన మండల అబ్బాయికివ్వాలని మీ అందరికీ వినమ్రంగా వేడుకుంటున్నా చేతికొచ్చిన కొడుకు కళ్ళముందే ప్రాణంతో యుద్ధం చేస్తుంటే ఆ తల్లిదండ్రుల వేదన ఏలా ఉంటుందో ఊహించుకోవడం కూడా కష్టమే మన ఇంట్లో మన పిల్లలు బయటకు వెళ్లి లేట్ గా వస్తేనే వాళ్ళు ఇంటికి చేరేదాకా మన ప్రాణం కొట్టుకుంటుంది,అటువంటిది ఆ తల్లిదండ్రుల బాధ వర్ణనాతీతం మీకు తోచినంత సహాయం చేయగలరు.ఆ తల్లి కడుపుకోత ఎలా వుంటుందో ఊహించుకుంటేనే కన్నీళ్లు వచ్చేస్తున్నాయ్ తలో చెయ్యి వేస్తే ఆ నిండు ప్రాణం మన కళ్ళ ముందే తిరిగే అవకాశం ఉంది.ఫోన్ పే,గూగుల్ పే నంబర్ 9963050417

## అక్రమంగా తరలిస్తున్న గంజాయిని పట్టుకున్న పోలీసులు

**-262 కేజీల గంజాయి స్వాధీనం**

**-నలుగురు వ్యక్తులు అరెస్ట్**



**అక్షర విజేత, నల్లజర్ల :** తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం
నల్లజర్ల మండలం వీరవల్లి టోల్ ప్లాజా వద్ద అక్రమంగా రవాణా చేస్తున్న ఐదు లక్షల విలువైన 262 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకున్న నల్లజర్ల పోలీసులు. ఈ సందర్భంగా బుధవారం నల్లజర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ విలేకరుల సమావేశంలో వివరాలను తెలియజేశారు. జగ్గంపేట నుండి చెన్నైకుఅక్రమంగా గంజాయి రవాణా చేస్తున్న ఐచర్ వాహనంతో పాటు ఒక కార్ ను,3100 రూ. నగదును స్వాధీనం చేసుకున్నామని నలుగురు వ్యక్తులనుఅదుపులోతీసుకున్నామని వెల్లడించిన నల్లజర్ల సిఐ శ్రీనివాస్
గంజాయి తరలిస్తున్నారన్న సమాచారంతో టోల్ ప్లాజా వద్ద పోలీస్ సిబ్బంది వాహనాలను తనిఖీ చేస్తున్న సందర్భంలో ముందుగా రాజమహేంద్రవరం నుండి ఏలూరు వెళ్తున్న స్విఫ్ట్ డిజైర్ వాహనాన్ని ఆపగా అందులోని ముగ్గురు వ్యక్తులు పారిపోతుండగా వెనుకే వస్తున్న ఐసర్ వ్యాన్ లోని వారు కూడా పారిపోతుండగా వారిని పట్టుకొని వ్యాన్ సోదా చేయగా అందులో వున్న పది బస్తాలలో 262కిలోల గంజాయి ని ముగ్గురు వ్యక్తులను పైలట్ వాహనాన్ని ఐసర్ వాహనాన్ని అదుపులో తీసుకున్నట్లు నల్లజర్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.



# విద్యుత్ అమరవీరుల పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి..

## -విద్యుత్ అమరవీరులకు నివాళులర్పించిన వామపక్ష పార్టీల నాయకులు...



అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధి బషీర్‌బాగ్ విద్యుత్ పోరాటంలో అసువులు బాసిన విద్యుత్ అమరవీరుల స్ఫూర్తితో ఉద్యమించాలని వామపక్ష పార్టీలు సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకులు పిలుపునిచ్చారు. తోరూర్ మండల కేంద్రంలో అమరవీరుల స్తూపం దగ్గర బషీర్బాగ్ విద్యుత్ ఉద్యమ అమరవీరులకు వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో నివాళులు అర్పించారు. అనంతరం సిపిఎం పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు హెూమ బిక్షపతి, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తోరూర్ డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగయ్యలు మాట్లాడుతూ,2000 సం.లో విద్యుత్ ఛార్జీల వ్యతిరేక ప్రదర్శన సందర్భంగా బషీర్‌బాగ్ వద్ద పోలీసులు జరిపిన కాల్పుల్లో చనిపోయిన అమరవీరులు కామ్రేడ్ విష్ణువర్ధన్ రెడ్డి రామకృష్ణ బాలస్వామి ల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా ఉద్యమాలు నిర్మించాలని వారు అన్నారు.ఆనాడు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకురావటానికి ప్రయత్నిస్తే విద్యుత్ రంగం. ప్రభుత్వ రంగంలోనే ఉండాలి, ప్రైవేటీకరించొద్దని డిమాండ్ చేస్తూ ఆనాడు 9 వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో విద్యుత్ పోరాటం చేశామన్నారు. ఆనాటి పోరాటం, విద్యుత్ అమరవీరుల త్యాగాల వల్ల రైతులకు ఉచిత విద్యుత్, పేదలకు క్రాస్ సబ్సిడీని పాలకులు ఇస్తున్నారని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రాల జాబితాలోని విద్యుత్‌ను లాగేసుకొని సంస్కరణలు తీసుకువచ్చిందన్నారు. జి.ఎస్.టి.తో రాష్ట్రాల స్వయం ప్రతిపత్తిమీద దెబ్బ కొట్టారని వారు విమర్శించారు. రాష్ట్రంలో అధికారంలోకి చ్చిన కాంగ్రెస్ ప్రభుత్వ ప్రతినిధి బృందం ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అమెరికా, దక్షిణ కొరియా దేశాల్లో పర్యటన చేసిందని, ఈ పర్యటనలో ప్రపంచ బ్యాంకు ప్రతినిధులతో తెలంగాణ అభివృద్ధి కోసం చర్చలు జరిపామని వారు ప్రకటించారని, అయితే వారు ప్రపంచ బ్యాంకుతో ఏం చర్చలు జరిపారు? ప్రపంచ బ్యాంకు ఏం సలహాలు ఇచ్చిందో తెలంగాణ ప్రజలకు బహిర్గతం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. ప్రపంచ బ్యాంకు సాధారణంగా ప్రజలకు ఉచితంగా ఏమీ ఇవ్వవద్దని, పన్నులు విధించండని, సబ్సిడీలు ఎత్తివేయండని సూచనలు చేస్తుందని, అలాంటి సూచనలు ఏమైనా ముఖ్యమంత్రి గారు తీసుకున్నారా? అన్న విషయం తెలియజేయాలన్నారు. 24 ఏండ్లు గడుస్తున్నా ఆనాటి విద్యుత్ పోరాట దృశ్యాలు కండ్ల ముందే మెదలాడుతున్నాయని అన్నారు. ఆనాటి ఘటన యాదృచ్ఛికమైనది కాదని, ప్రభుత్వ విధానాలకు సంబంధించినదని చెప్పారు. పాలకుల విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడక తప్పదని హెచ్చరించారు. నేడు దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. సంస్కరణలు, ఆర్థిక విధానాలు, మతోన్మాదానికి వ్యతిరేకంగా ప్రజల పక్షాన పోరాడాల్సిన బాధ్యత వామపక్ష పార్టీలపై ఉందని, విద్యుత్ అమరవీరుల సాక్షిగా ఆ బాధ్యతను ముందుకు తీసుకెళ్తామని చెప్పారు. విద్యుత్ పోరాటం, ముగ్గురు అమరవీరుల త్యాగాల వల్లే నేటికి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచాలంటే పాలకులు భయపడుతున్నారని వారు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన విద్యుత్ సంస్కరణల వల్ల ప్రజలపై భారం పడుతోందని అన్నారు. ప్రపంచ బ్యాంకు షరతులకు తలగ్గి పేద, మధ్యతరగతి ప్రజలపై బారాలు వేస్తే వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని వారు ప్రభుత్వాలను హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ మండల కార్యదర్శి బందు మహేందర్, మండల సహాయ కార్యదర్శి కిరణ్, సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు ఆలకుంట్ల సాయిలు, సిపిఎం మండల నాయకులు కొత్త వెంకటరెడ్డి, దొమ్మటి సోమయ్య, తిమ్మిడి రవి, గణపురం లక్ష్మణ్, యాకూబ్ , ఉడుగుల వేణు, వెంకన్న, మల్లయ్య, సాంబయ్య, ఎల్లయ్య, ,తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా ప్రధాన ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ

## - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



అక్షర విజేత : మహబూబాబాద్ ప్రతినిధి బుధవారం పట్టణంలోని జిల్లా ప్రధాన ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ఆసుపత్రిలోని సర్జికల్, జనరల్ మెడిసిన్, వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న పేషెంట్ల వివరాలు అడిగి తెలుసుకున్నారు. చికిత్స పొందుతున్న ప్రతీ పేషేంట్ వద్దకు వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితులను స్వయంగా వారిని అడిగి తెలుసుకున్నారు. పేషేంట్ల యొక్క కేసు షీట్ లను పరిశీలించి వారికి అందిస్తున్న వైద్యాన్ని డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ మరియు ఇతర వ్యాధుల పట్ల అప్రమత్తమై పేషెంట్లకు ఇబ్బంది కలుగకుండా వైద్య సేవలు కల్పించాలని సూచించారు. ఆసుపత్రిలోని వార్డులలో ఉన్న మందులను పరిశీలించారు. ఆసుపత్రులలోని పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.తెలంగాణ డయాగ్నస్టిక్ ను పరిశీలించి ప్రతిరోజు ఎన్ని టెస్టులు టి.హబ్ కు వస్తున్నాయని, ఎక్కువగా ఎక్కడినుండి శాంపిల్స్ వస్తున్నాయని అడిగి తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీనివాసరావు, ఆర్.ఎం.ఓ డాక్టర్ జగదీశ్వర్,డ్యూటీ డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

# గణపతి నవరాత్రి ఉత్సవాలు శాంతియుతంగా జరపాలి

## -తొర్రూర్ సర్కిల్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మత పెద్దలు, నాయకులతో లో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించిన తొర్రూర్ డిఎస్పీ సురేష్




అక్షర విజేత : తొర్రూరు, మహబూబాబాద్ ప్రతినిధిబీ ప్రజాక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే గణేష్ ఉత్సవాలు మరియు మిలాద్-ఉన్-నబీ పండగల దృశ్య మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకేన్ (ఐపీఎస్) ఆదేశాలమేరకు తొర్రుర్ సర్కిల్ లోని తొర్రుర్, దంతాలపల్లి, నెల్లికుదుర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గ్రామ పెద్దలు, మతపెద్దలు, నాయకులతో తొర్రుర్ డిఎస్పీ సురేష్ శాంతి సమన్వయ సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా తొర్రుర్ డిఎస్పీ సురేష్ మాట్లాడుతూ.. గణేష్ ఉత్సవాలకు మరియు మిలాద్-ఉన్-నబీ పండుగలకు సంబంధించి పలు సూచనలు చేయడమైనది. రాబోయే అన్ని పండుగలు ప్రజలు శాంతియుతంగా జరుపుకోవాలని అన్నారు.సామాజిక మాధ్యమాల్లో తప్పుడు వదంతులు నమ్మవద్దని, సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని, తప్పుడు ప్రచారం చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలొ తొర్రుర్ సీఐ జగదీష్,తొర్రుర్ ఎస్.ఐ 1 ఉపేందర్,తొర్రుర్ ఎస్.ఐ 2 రాంజీ నాయక్,నెల్లికుదురు ఎస్.ఐ రమేష్ బాబు, దంతాలపల్లి ఎస్.ఐ రాజు, నర్సింహులపేట ఎస్.ఐ సురేష్, మతపెద్దలు పాల్గొన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్న ఎస్సై మోహన్ రెడ్డి

## -అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు



అక్షర విజేత జుక్కల్ నియోజకవర్గ ప్రతినిధి కామారెడ్డి జిల్లా బిచ్కుంద మండలంలోని మంజీర పరివాహక ప్రాంతాల గ్రామాల నుండి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న మూడు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్టు ఎస్సై మోహన్ రెడ్డి తెలిపారు. పట్టుకున్న ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై ఎవరైనా ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకొని కేసు నమోదు చేస్తామని పేర్కొన్నారు.

# అభివృద్ధికి అధికారులు అడ్డంకులు

## -అభివృద్ధి ఎలా చేయాలి ..సర్పంచ్ రాజగోపాల్



అక్షరవిజేత, రామకుప్పం:- మండల పరిధిలోని మేజర్ పంచాయతీ బందార్లపల్లి లోని గ్రామ సర్పంచ్ మండల ప్రభుత్వ అధికారుల నిర్లక్ష్యం గురించి మాట్లాడుతూ ఏ పని చేసినా వారికి సంబంధిత బిల్లులు పెట్టకుండా చాలా ఇబ్బంది గురి చేస్తున్నారని గత ప్రభుత్వంలో చేసిన పనులు కూడా బిల్లులు చేయకపోగా సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు ఫోన్ చేసినా తీయకపోగా నిలదీసి అడిగినందుకు మాపై అధికారులు చేయొద్దని చెప్పారని తెలిపారు పై అధికారులు అడిగినందుకు మేము చెప్పలేదని చేతులు దులుపుకున్నారు గట్టిగా అడిగినందుకు కుప్పం నియోజకవర్గ అధికార ఎమ్మెల్సీ రికార్డు చేయొద్దని వారి మీద నిందలు వేస్తున్నారు ఇలా చేయటం వలన ప్రజల సమస్యలను ఎలా పరిష్కరించాలని స్థానిక సంస్థల పరిపాలన ఎలా ముందుకు తీసుకెళ్లాలని కుప్పం నియోజకవర్గ స్వయాన ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గంలో చాలా అభివృద్ధి చేయాలని తాపత్ర పడుతున్నారని కానీ అధికారులు ఏమాత్రం పట్టించుకోవడంలేదని కావున వీటి మీద జిల్లా ఉన్నత అధికారులు స్పందించి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆవేదన వ్యక్తం చేశారు

# గంగా శ్రీనివాసరావు జంపని వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రత్తిపాటి వెంకట కుమారి కి జన్మదిన శుభాకాంక్షలు



అక్షర విజేత చిలకలూరిపేట మాజీ మంత్రి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సతీమణి ప్రతిపాటి వెంకట కుమారి జన్మదిన వేడుకలను గణపవరం గ్రామం తెలుగుదేశం పార్టీ నాయకులు అభిమానులు ఘనంగా నిర్వహించారు. పార్టీ కు చెందిన గణపవరం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు మున్సిపల్ ఫ్లోర్ నాయకులు గంగా శ్రీనివాసరావు జంపని వెంకటేశ్వరరావు నాయకులు మరియు గణపవరం గ్రామంలోని అంబేద్కర్ కాలనీతెలుగుదేశం పార్టీ కార్యకర్తలుజన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు..

# పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీ తో ఫోన్ స్వాధీనం



అక్షర విజేత సిద్దిపేట పోగొట్టుకున్న మొబైల్ ఫోన్ సి ఈ ఐ ఆర్ టెక్నాలజీతో ఫోన్ స్వాధీనం చేసుకుని తిరిగి బాధితునికి అప్పగించిన వన్ టౌన్ ఎస్ఐ కనకయ్య గౌడ్, అఖిల్ అనే వ్యక్తి సిద్దిపేట పట్టణంలో తమ ఫోన్లు పోగొట్టుకున్నామని పిర్యాదు చేయగా ఈ క్రమంలో ప్రభుత్వం నూతనంగా తీసుకువచ్చిన డబ్ల్యూ డబ్ల్యూ డబ్ల్యూ సీఈఐఆర్ గౌట్ ఇన్ అనే వెబ్సైట్లో ఫోన్ల యొక్క ఐఎంఈఐ నెంబర్ ను ఎంటర్ చేసి, బ్లాక్ చేశాడరు. అట్టి ఫోన్లలో దొరికిన వ్యక్తులు ఈ వెబ్సైట్ ద్వారా అతని వివరాలతో కూడిన సమాచారం సిద్దిపేట 1 టౌన్ పోలీసులకు చేరింది. సమాచారం అందుకున్న పోలీసులు ఫోన్ దొరికిన వ్యక్తుల నుండి ఫోన్ స్వాధీనం చేసుకుని, పోగొట్టుకున్న వ్యక్తికి అందజేయడం జరిగింది.

## ముధోల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనె ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చా ఎమ్మెల్యే రామారావు పటేల్.

**– ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్ గిరిజన నరసింహ నగర్ తాండ లో గిరిజనుల మధ్య 69 వ జన్మదిన వేడుకలు జరుపుకున్నారు.**



అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి లోకేశ్వరం మండలంలోని నరసింహ నగర్ తండాలో ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్. కుటుంబ సమేతంగా తన 69 వ జన్మదిన వేడుకలు గిరిజన తాండ లో జరుపుకోవడం చాలా సంతోషకరమని అన్నారు. జన్మదిన వేడుకలు భాగంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బిజెపి సీనియర్ నాయకులు భైంసా మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు మాట్లాడుతూ ముధోల్ ఎమ్మెల్యే ఒక రైతుబిడ్డగా ఉండి గిరిజన తాండకు వచ్చి మా దగ్గర తన 69వ జన్మదిన వేడుకలు జరుపుకోవడం మా గ్రామస్తులకు మాకు చాలా సంతోషంగా ఉన్నది అన్నారు. ఆయుష్మ ఆరోగ్యాలతో నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ఇలాంటి జన్మని వేడుకలు మరెన్నో జరుపుకోవాలని రాజేష్ బాబు అన్నారు. మరియు ఎన్నికల్లో భాగంగా ఎమ్మెల్యే ఇచ్చిన హామీలను నెరవేర్చాలని అన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ లోకేశ్వరం మండలంలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కారం అయ్యేలా చేస్తారని హామీ ఇచ్చారు. మరియు నరసింహ నగర్ తాండ లో బాలికల పాఠశాల హాస్టల్ వసతి కొరకు ప్రయత్నం చేసి వచ్చేలా చేస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా రైతే రాజు కాదు. రైతును రాజు చేసే నాయకుడే అసలైన నాయకుడు అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిష్టాబాయి గన్యానాయక్ ఫౌండేషన్ చైర్మన్ జాదవ్ రాజేష్ బాబు. కుంటాల మాజీ ఎంపీపీ గజ్జరం. భైంసా మండల ఎంపీపీ అబ్దుల్ రజాక్. మాజీ జెడ్పిటిసి సోలంకి భీమ్రావు.పండిత్ రావ్.మాజీ సర్పంచులు మాజీ ఎంపిటీసీలు బిజెపి నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు

## ప్రభుత్వ భూమి చుట్టూ ప్రహరి గోడ నిర్మించండి



అక్షర విజేత సిద్దిపేట బుధవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ కలెక్టర్ కార్యాలయంను అనుకోని ఉన్న భూమిని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్వే అదికారులు మ్యాప్ ను చుపిస్తు ఎక్కడెక్కడ ఎమేమీ ఉన్నాయో వంటి విషయాలను కలెక్టర్ కి క్షేత్ర స్థాయిలో క్లుప్తంగా వివరించారు.కలెక్టరేట్ కోసం భూమి ఇచ్చిన వారికి ఇందులో కేటాయించిన భూమిలో లేఅవుట్ చేసి ప్లాట్ల ను అందించాలన్నారు.

ప్రహరి గోడ నిర్మాణం అక్కడక్కడా సూమారు 500మీటర్ల మేర మొత్తం నిర్మిస్తే పూర్తి అవుతుందని అధికారులు కలెక్టర్ కి తెలుపగా ఎలాంటి సమస్యలు ఎదురైన పరిష్కరించి ప్రహరి గోడ నిర్మాణం పూర్తి చెయ్యాలన్నారు. జిల్లా కోర్డు కాంప్లెక్స్ కి కేటాయించిన 10 ఎకరాల స్థలాన్ని చుశారు. రాజీవ్ రహదారి నుండి కోర్టు కాంప్లెక్స్ కి తాత్కాలికంగా దారిని నిర్మించేందుకు, లేఅవుట్ డెవలప్ చెయడానికి, మీగత ప్రహరీ గోడ నిర్మాణం కి సంబంధించిన ప్రపోజల్ పంచాయతి రాజ్ ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారితో చర్చించి దానికి ఎస్టిమేట్ తయారు చేసి నిర్మాణాలు పూర్తి చేసెందుకు చర్యలు చేపడతామని తెలిపారు.కలెక్టర్ వెంట ఎడి సర్వే ల్యాండ్ వినయ్ కూమార్, కలెక్టరేట్ ఎఓ అబ్దుల్ రహమాన్ తదితరులు హాజరయ్యారు.

## రాష్ట్ర మంత్రులను కలిసిన గోపాలపురం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు





అక్షర విజేత, దేవరపల్లి తూర్పుగోదావరి జిల్లా గోపాలపురం నియోజకవర్గం ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు బుధవారం

వెలగపూడి సచివాలయంలో గోపాలపురం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమల పై వివిధ శాఖల మంత్రులతో కలిసి నియోజవర్గ అభివృద్ధికి కృషి చేయాలని గోపాలపురం నియోజకవర్గ శాసనసభ్యులు మద్దిపాటి వెంకటరాజు కోరారు.

## కోటనందూరు తాసిల్దార్ కార్యాలయంలో పంట సాగు హామి పత్రంలపై సమావేశం



అక్షర విజేత కోటనందూరు. కాకినాడ జిల్లా కోటనందూరు మండలం కోటనందూరు తాసిల్దార్ కార్యాలయంలో బుధవారం మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో గ్రామ వ్యవసాయ ఉద్యానవన నాయకులు మరియు గ్రామ రెవిన్యూ అధికారులు లతో సమావేశం ఏర్పాటు చేయడం జరిగినది. ఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ (సి సి ఆర్ సి) పంట సాగు హామీ పత్రాలపై మొత్తం చేయవలసిన1702 పత్రాలకును1442 పత్రాలు చేయగా మిగిలినవి రెండు రోజుల్లో పూర్తి చేయాలని వారికి చంద్రశేఖర్ సూచించారు. అలాగే ఈ పంట నమోదు మండల వ్యవసాయ ఉద్యాన పంటలు సాగు నమోదు15700 చేయవలసి ఉండగా అందులో 9000 ఎకరాలు నమోదు చేసి ఉన్నారు మిగతా6700 పూర్తి పూర్తి చేయాలని సూచించారు. ఈ పంటకు వీఆర్వో అతోనిటికేషన్ పూజ చేసిన వెంటనే వి ఏ ఎన్ ఎస్ కూడా అతోనికేషన్ పూర్తిచేయాలని వ్యవసాయ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ సుభాష్ వీఆర్వోలు, వ్యవసాయ శాఖ సహాయకులు ఏఈఓ శివ కుమారి తదితరులు పాల్గొన్నారు.

## ప్రేమోన్మది దాడిలో మరణించిన గిరిజన కుటుంబానికి ఐదు లక్షల నగదు అందించిన పెద్ది దంపతులు



అక్షర విజేత నర్సంపేట/ చెన్నారావుపేట మండలం 16 చింతల తాండ గ్రామంలో ప్రేమోన్మాది దాడిలో గాయపడిన గిరిజన కుటుంబానికి నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి సహకారం తో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అండ పార్టీ తరపున రూ. 5 లక్షల రూపాయల నగదును బాధిత కుటుంబానికి అందజేసిన పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతులు

ఇచ్చిన మాట నిలబెట్టుకున్న బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి స్వప్న దంపతుల కు కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు వరంగల్ జిల్లా చెన్నారావు పేట మండలం లోని 16 చింతల తాండ గ్రామంలో వారం రోజుల క్రితం ప్రేమోన్మాది చేతిలో దారుణ హత్యకు గురైన గిరిజన కుటుంబాన్ని ఆదుకునేందుకు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకు వచ్చారు. ప్రేమోన్మాది నాగరాజు చేసిన దాడిలో తల్లితండ్రులిద్దరూ శ్రీనివాస్, సుగుణ చనిపోవటంతో ఆ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు దీపిక, మదన్ లు అనాథలయ్యారు. దాడి ఘటనలో ఇద్దరు పిల్లలు కూడా తీవ్రంగా గాయపడి చికిత్స అనంతరం కోలుకున్నారు. చనిపోయిన దంపతుల పిల్లలిద్దరిని మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి కేటీఆర్ వద్దకు తీసుకెళ్లారు బిదీపికా, మదన్ ల చదువు బాధ్యత తానే స్వయంగా తీసుకుంటానని కేటీఆర్ హామీ ఇచ్చారు. హత్యకు గురైన పిల్లల తల్లి సుగుణ బీఆర్ఎస్ క్రియాశీల కార్యకర్త. పార్టీ తరపున కుటుంబాన్ని ఆదుకునేందుకు రూ. 5 లక్షలు ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి

ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నర్సంపేట నియోజకవర్గ నాయకులు, చెన్నారావుపేట మండల నాయకులు, క్లస్టర్ బాధ్యులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యశాల-2024



అక్షర విజేత నర్సంపేట/ తెలంగాణ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి సూచనల మేరకు నెక్కొండ మండలం లోని బీజేపీ కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ సభ్యత్వ నమోదు ప్రముఖ్ వడ్డెపల్లి నరసింహ రాములు ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదులుగా వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి, బాకం హరి శంకర్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. విశ్వగురువుగా భారత్ గా మారాలన్నా, వికసిత్ భారత్ సాకారం కావాలన్నా భారతీయ జనతా పార్టీతోనే సాధ్యం. అవినీతికి ఆస్కారం లేని పాలన, అభివృద్ధికి కొత్త నిర్వచనం ఇచ్చే బిజెపికి మరింత బలాన్ని ఇచ్చేందుకు యువతకు రాజకీయాలలో ప్రాధాన్యత కల్పించడం అది ఒక భారతీయ జనతా పార్టీ తోనే సాధ్యం భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు-2024 కార్యక్రమన్నీ ప్రారంభించడం జరిగిందన్నారు. సభ్యత్వం నమోదు కోసం 8800002024 నంబర్ కి కాల్ చేస్తే వచ్చే లింక్ ద్వారా నమోదు చేసుకోవచ్చు తెలియజేశారు.

ఈ కార్యక్రమం ద్వారా సభ్యత్వ నమోదు ప్రక్రియ విధానాన్ని తెలుసుకొని, ప్రతి బూత్ స్థాయి కార్యకర్తకు ఈ నమోదు ప్రక్రియను తెలియజేసేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది అని అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్, సబ్ కా విశ్వాస్, సబ్ కా ప్రయాస్ అనే నినాదంతో భారతదేశాన్ని అగ్రగామిగా నిలబెడుతున్న ప్రధాని మోదీ వికసిత భారత్ లో భాగం అయ్యేందుకు ఇది చక్కటి అవకాశం అని గుర్తుంచుకోవాలి అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్, నెక్కొండ మండల నాయకులు శ్రీరంగం సాగర్, వరంగల్ జిల్లా బిజెపి కార్యదర్శి గుడిపూడి రాధాకృష్ణ, జిల్లా పదాధికారులు, జిల్లా నాయకులు, మండల నాయకులు, సీనియర్ కార్యకర్తలు వివిధ మోర్చా నాయకులు, అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన సబ్ కలెక్టర్



అక్షర విజేత పిట్లం. సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ముందస్తుగా బిఎల్వోలు ఇంటింటా తిరుగుతూ ఓటర్ నమోదు సర్వే కార్యక్రమాన్ని పూర్తి చేయాలని కామారెడ్డి జిల్లా సబ్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆదేశించారు.

పిట్లం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని కామారెడ్డి జిల్లా సబ్ కలెక్టర్ శ్రీనివాసరెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికలు సమీపిస్తున్నాయని కావున బి ఎల్ వో లు ఓటర్ నమోదు కార్యక్రమాన్ని త్వరగా పూర్తి చేయాలనీ ఇంటింటా తిరుగుతూ సర్వే పూర్తి చేయాలని ఎల్ ఆర్ ఎస్ ను త్వరగా పూర్తి చేసి అందజేయాలని రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. మరియు ప్రజలు రిజిస్ట్రేషన్ కోసం వచ్చేవారికి త్వరగా రిజిస్ట్రేషన్ చేసి అందజేయాలని ప్రజావాణిలో వచ్చి ఫిర్యాదులను సమస్య లను పరిష్కారం చేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో చేసిడిప్యూటీ తాసిల్దార్ సుధాకర్ ,ఆర్ఐ శీతల్, ఎంపీడీవో కమలాకర్, సీనియర్ అసిస్టెంట్ గోపాల్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ నిబంధనల మేరకు ఎల్ఆర్ఎస్ ప్రక్రియను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** బుధవారం సాయంత్రం కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబర్ లో రెవెన్యూ నీటిపారుదల మున్సిపల్ శాఖల అధికారులతో ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియ పై ఆమె సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వ నిబంధన ప్రకారం ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. నిబంధనల మేరకు సంబంధిత ధ్రువ పత్రాలు సమర్పించిన వాటికి మాత్రమే అనుమతి ఇవ్వాలని, ప్రభుత్వ స్థలాలు, శిఖం, పోరంబోకు వంటి ప్రభుత్వాదీన భూములలో ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతులు మంజూరు చేయరాదని ఆదేశించారు. ఎలాంటి తప్పులు జరగకుండా సక్రమంగా ఎల్ ఆర్ ఎస్ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. ఎల్ ఆర్ ఎస్ పై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఆర్డీవో, తాహసిల్దార్, మున్సిపల్, ఎంపీడీవో కార్యాలయాలలో ఎల్ ఆర్ ఎస్ కై అవసరమైన ధ్రువపత్రాల జాబితాను ప్రదర్శించాలని ఆదేశించారు. అనంతరం ఎల్ ఆర్ ఎస్ పై ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మున్సిపల్ కమిషనర్, తాసిల్దార్లతో చర్చించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఆర్ఓ భుజంగరావు, జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్, సర్వే ల్యాండ్ రికార్డు ఏడి సుదర్శన్, మునిసిపల్ కమిషనర్లు రాజు, మనోహర్, రాజేష్ కుమార్, టౌన్ ప్లానింగ్ అధికారి అనురాధ, అధికారులు, తదితరులు, పాల్గొన్నారు.

# ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి

**-సీజనల్ వ్యాధులు రాకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి.**

**-కొండాపూర్ ఏరియా ఆసుపత్రి కలెక్టర్ ఆకస్మిక తనిఖీ.**

**-వైద్య అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ శశాంక.**



**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు,సీజనల్ వ్యాధులు,జ్వరాల నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ శశాంక వైద్య అధికారులను ఆదేశించారు.రంగారెడ్డి జిల్లా కొండాపూర్ లోని ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ శశాంక ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఏరియా ఆసుపత్రి వైద్య సిబ్బంది తోపాటు పేషెంట్లకు సంబంధించిన వార్డులను పరిశీలించారు.ప్రస్తుతం మలేరియా,డెంగ్యూ వంటి వ్యాధులు సోకి ఆసుపత్రులకు వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని, ఏరియా ఆసుపత్రి పరిధిలోని ప్రజలకు సీజనల్ వ్యాధులు సొకాకుండ తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని వైద్య అధికారులను ఆదేశించారు.ప్రతిరోజూ సగటున ఎంతమంది రోగులు ఆసుపత్రికి వస్తున్నారు,వారిలో ఎంతమంది ఇన్ పేషంట్లుగా అడ్మిట్ అవుతున్నారు,డెంగ్యూ,మలేరియా,విషజ్వరాలు వంటి వాటితో ఎంతమంది ఆసుపత్రిలో చికిత్సలు పొందుతున్నారనే వివరాలను డాక్టర్లను అడిగి తెలుసుకున్నారు.ఏరియా ఆసుపత్రిలో వైద్యం తీసుకుంటున్న రోగులను పలకరించి అందుతున్న వైద్యం గురించి అడిగి తెలుసుకున్నారు.ఏరియా ఆసుపత్రికి వైద్యం కొరకు ఎక్కడెక్కడి నుండి ప్రజలు వస్తారని వైద్య సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.వచ్చిన వారికి సరైన వైద్యం అందించాలని,ఆసుపత్రి పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత డాక్టర్లకు,సిబ్బందికి సూచించారు.టెస్టులు నిర్వహించి వివరాలు రిజిస్టర్ లో నమోదు చేయాలని, సీజనల్ వ్యాధుల నియంత్రణకు పకడ్బందీ చర్యలు చేపట్టాలని సూచించారు.ముఖ్యంగా జ్వరాలతో ఆసుపత్రులకు వచ్చే ప్రతి ఒక్కరికి రక్త నమూనాల సేకరణ, ఇతర వైద్య పరీక్షలు నిర్వహించి డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్,డయేరియా వంటి వ్యాధులు వ్యాప్తి చెందకుండా, మెరుగైన వైద్య సేవలు అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ తనిఖీలో డాక్టర్ జి.రాజు, డిసిహెచ్ఎస్,డాక్టర్ జి.అనురాగిణి రెడ్డి,మెడికల్ సూపరింటెండెంట్, డాక్టర్ చంద్రకృష్ణ ఆర్ఎమ్ఓ, డాక్టర్ సుధాకర్ సీఎస్ జనరల్ మెడికల్,హేమలత న్యూరో సూపరింటెండెంట్, శ్రీమతి హెప్సిభా ఇన్ఫెక్షన్ కంట్రోల్ ఆఫీసర్, డాక్టర్ అపర్ణ, టి హబ్ ఇంచార్జి, వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు...

# శాపంగా మారిన శంషాబాద్ జాతీయ రహదారి

**-గవర్నమెంట్ హాస్పిటల్ గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గవర్నమెంట్ స్కూల్స్, ప్రైవేట్ స్కూల్స్,వచ్చే విద్యార్థులు**

**-కూరగాయల మార్కెట్ కి వచ్చే ప్రజలుకు తప్పని తిప్పలు.**

**-ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మించాలి. -బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ డిమాండ్**







**అక్షర విజేత,రంగా రెడ్డి బ్యూరో:** శంషాబాద్ పట్టణ కేంద్రంలోని జాతీయ రహదారి పాదాచారులకు శాపంగా మారిందని పట్టణ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మార్కెట్ యార్డ్ కు,గవర్నమెంట్ హాస్పిటల్,గవర్నమెంట్ ప్రభుత్వ జూనియర్, జిల్లా పరిషత్ హై స్కూల్, జిల్లా పరిషత్ బాలికల,హై స్కూల్,, మొయినాబాద్ మండలం షాబాద్ మండలం మహేశ్వరం మండలం షాద్ నగర్,హైదరాబాద్,, పరిసరాల నుండి వచ్చి వెళ్లే క్రమంలో అనేక ప్రమాదాల బారిన పడుతూ మృతి చెందిన ఘటనలు పదుల సంఖ్యలో చోటుచేసుకున్నాయి.పాదాచారులకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని బీజేవైఎం నాయకులు మేకల ఆనంద్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ... శంషాబాద్ విమానాశ్రయం వ్యాపారాల సముదాయాల కలిగిన పట్టణమిది. జాతీయ రహదారి దాటే క్రమంలో నిత్యం వేలాది సంఖ్యలో వాహనాలు తరచూ రాకపోకలు కొనసాగిస్తున్న తరుణంలో గతంలో అనేక ప్రమాదాల బారిన పడి వైకల్యం చెందారు మరి కొంతమంది మృత్యువాత పడ్డ ఘటనలు ఎన్నో చోటు చేసుకున్నాయి. అయినా స్థానిక ప్రజాప్రతినిధు లు నిమ్మకు నీరెత్తినట్టుగా వివరిస్తున్నారని విమర్శించారు. రద్దీగా ఉండే ప్రాంతాలలో ప్రయాణ యోగ్యంగా సురక్షితంగా ప్రయాణించేందుకు ఫుట్ ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణం చేపట్టాలని,కొంకరి సతీష్ జర్కాని శంకర్ మెట్టు రమేష్ బండి శ్రీను పాలెమోని మహేందర్ మెరుగు పండు మురళి సిముల శ్రీశేలం శ్రీధర్ సతీష్ .నవీన్ లడ్డు ఉదయ్ శ్రీకాంత్ శ్రవణ్ సిద్ధాంతి గ్రామస్తులు బీజేవైఎం నేత మేకల ఆనంద్,ముదిరాజ్, డిమాండ్ చేశారు.

# మీరు మారరా, పద్ధతులు మారవా?

**-సిగ్నల్స్ జంఫ్ చేస్తూ రాంగ్ రూట్లో ఆర్టీసీ బస్సు డ్రైవర్ల తీరు.**

**-సామాన్యులకు ఓ రూల్.. ఆర్టీసీకి ఓ రూలా..**

**-ఆర్టీసీ బస్సు డ్రైవర్ ఓవరాక్షన్**

**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న వాహనదారులు,ప్రయాణికులు.**




**అక్షరవిజేత,రంగారెడ్డి బ్యూరో:** ఎన్నిసార్లు అధికారులు చెప్పిన గాని డ్రైవర్ల తీరు మారదు,మీరు మారరా, పద్ధతులు మార్చుకోరా అంటూ ప్రశ్నిస్తున్నారు తోటి వాహనదారులు,ప్రయాణికులు.సామాన్యులకు ఓ రూల్.. ఆర్టీసీకి ఓ రూలా అంటున్నారు.బుధవారం షాద్ నగర్ పట్టణంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్లు సరైనా క్రమంలో బస్సును నడపకుండ బాధ్యతా రహితంగా వ్యవహరిస్తున్నారు.చౌరస్తాలో సిగ్నల్ పడ్డా కూడా రాంగ్ రూట్లో బస్సులు నడుపుతూ సామాన్యులకు ఇబ్బందులు సృష్టిస్తున్నారు.పరిగి నుండి షాద్ నాగర్ పట్టణానికి ఆర్టీసీ బస్సు వచ్చింది.అయితే అక్కడ సిగ్నల్ పడడంతో వాహనాల వాహనదారులందరూ తమ వాహనాలను నిలిపి సిగ్నల్ కోసం వేచి ఉన్నారు.ఈ క్రమంలో పరిగి నుండి వచ్చిన ఆర్టీసీ బస్సు డ్రైవర్ సిగ్నల్ లెక్క చేయకుండా హైదరాబాదు రోడ్డు నుండి బస్సును యూటర్న్ చేశాడు.ఈ క్రమంలో కార్నర్ లో ఉన్న ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్ కు బస్సు వెనక భాగం స్వల్పంగా తలిగింది.అవేవీ పట్టనట్లుగా ఆర్టీసీ డ్రైవర్ ఇష్టనుసరంగా బస్సు నడుపుతూ బస్టాండ్లోకి వెళ్ళాడు.సుమారు బస్సులో 50 పైగా ప్రజలు ప్రయాణిస్తుంటారు బాధ్యతారహితంగా నడపాల్సిన డ్రైవర్లు ఇష్టానుసారంగా నడపడం వల్ల ప్రమాదం జరుగుతే బాధ్యులు ఎవరని సామాన్య ప్రజలు ప్రశ్నిస్తున్నారు.సగటు సామాన్య మానవులు సామాన్యులకు ఒక రూల్ ప్రభుత్వ వాహనాలకు ఒక రులా అని ప్రశ్నిస్తున్నారు.ఇలాంటి బాధ్యతలేని డ్రైవర్లపై ఆర్టీసీ అధికారులు చర్యలు తీసుకోవాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు..

# వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు





**అక్షర విజేత, దేవరపల్లి** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం, చెందిన లకం సాని ఆదిత్య బాబు జన్మదిన వేడుకలు గోపాలపురం నియోజకవర్గం దేవరపల్లి మండలం గొల్లగూడెం గ్రామంలో గల లగడపాటి రామలక్ష్మమ్మ. వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. దివ్యాంగుల సమక్షంలో కేకును కత్తిరించి పంపిణీ చేశారు. అదేవిధంగా యువ గళం ఆధ్వర్యంలో ఆశ్రమానికి తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తామని తెలియజేశారు. కొంత నగదును ఆశ్రమ వ్యవస్థాపకులు కాగిత భాస్కరరావుకు అందజేశారు.

# గ్రామాల అభివృద్ధికి అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలి

## కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు



**అక్షర విజేత, చాగల్లు** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గచాగల్లు మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశంలో పాల్గొన్న కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అదేవిధంగా గ్రామాల్లో పారిశుద్ధ్య నిర్వహణ సక్రమంగా నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు ఈ కార్యక్రమంలో, అధికారులు, మట్టా వీరాస్వామి , నిర్మలా కుమారి చెల్లింకుల శ్రీవిజయ నాదెళ్ల శ్రీరామ్ , కాశీ , సర్పంచ్ లు, ఎంపీటీసీ లు. తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

---



## బ్రేకింగ్ న్యూస్.....

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామ స్టేజ్ వద్ద వనపర్తి డిపోకి చెందిన **TS 32 T% 5577** ఆర్టిసి బస్సు పామిరెడ్డిపల్లి పల్లి గ్రామానికి చెందిన బోయ అశోక్, బోయ చందు **TS 07 EF 4528** ద్విచక్ర వాహనంపై వనపర్తికి వెళుతుండగా ఆర్టీసీ బస్సును ఢీకొనడంతో ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు. అతివేగంతో వెళుతున్న ద్విచక్ర వాహనం వల్లే ఈ ప్రమాదం జరిగిందని అక్కడున్న ప్రజలు అంటున్నారు...

# పటాన్చెరులో వైభవంగా శ్రీకృష్ణుడి రథయాత్ర





**అక్షర విజేత పటాన్చెరువు** పటాన్చెరులో జలగరి ఎట్టయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఎట్టయ్య కుమారుడు దేవా కార్యక్రమాన్ని ముందుండి నడిపించారు.

శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఏర్పాటు చేసిన రథయాత్ర తో పటాన్చెరులో వీధులన్నీ శోభాయమానంగా మారాయి, తీరొక్క విద్యుత్ దీపాలతో కళాకారుల ఆటపాటలతో సాంప్రదాయ నృత్యాలు, డప్పు సప్పులతో దేవతామూర్తుల వేషధారణలో కళాకారులు చేసిన నృత్యాలతో శ్రీకృష్ణ రథయాత్ర వైభవంగా ముందుకు సాగింది.

ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ అభ్యర్థి నీలం మధు ముదిరాజ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు, గత 15 సంవత్సరాలుగా ఎట్టయ్య గారి ఆధ్వర్యంలో రథయాత్ర జరుగుతుందని వారి కుటుంబంపై శ్రీకృష్ణుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, అదేవిధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పథంలో ముందుకు వెళుతున్న తెలంగాణ రాష్ట్ర ప్రజలపై కూడా ఉండాలని ముఖ్యమంత్రి ఏర్పాటు చేసిన హైడ్రా చెరువులు కుంటలు కబ్జాలపై కొరడా జూడిపిస్తుందని ఐడ్రాకు మా పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని నీలం మధు ముదిరాజ్ అన్నారు ,పటాన్చెరువు కు చెందిన పుర ప్రముఖులు అందరూ హాజరై ఈ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## హెడ్ కానిస్టేబుల్ నుండి ఏఎస్ఐగా

# వెనుముల .రాజుకు పదోన్నత బాధ్యతలు



**అక్షర విజేత, తాండూరు** వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామానికి చెందిన ఎనుముల రాజు ఘట్కేసర్ రాచకొండ కమిషనరేట్ పోలీస్ స్టేషన్ నందు హెడ్ కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఎనుముల రాజు బుధవారం రోజు ఏఎస్ఐ గా పదోన్నతి కల్పిస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తరాలు జారీ చేసింది. మేరకు ఘట్కేసర్ కమిషనరేట్ పోలీస్ స్టేషన్ కార్యాలయంలో సీఐ సైదుల్ ఏఎస్ఐ రాజుకు చిహ్నం అలంకరించి అభినందించారు. ఈ సందర్భంలో సీఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో నిర్లక్ష్యం చేయకుండా ఉన్నత అధికారుల ఆదేశానుసారం నడుచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బాధ్యతలు పెరిగినయి కాబట్టి సామాన్య ప్రజలకు సేవ చేయాలని పేర్కొన్నారు. ఉద్యోగంలో పనిచేసే ప్రతి ఒక్కరికి ఉన్నత స్థాయికి చేరే అవకాశాలు ఉంటాయని భవిష్యత్తులో మంచి పేరు ప్రతిష్టలు సంపాదించుకోవాలని అన్నారు. అనంతరం రాజు మాట్లాడుతూ 1990 సంవత్సరంలో కానిస్టేబుల్, గా విధుల్లో చేరి అంచలంచెలుగా హెడ్ కానిస్టేబుల్, ఏఎస్ఐ గా పదోన్నత పొందినందుకు సంతోషంగా ఉందని అన్నారు కానిస్టేబుల్ ఉద్యోగంలో చేరిన నాటి నుండి ఉన్నత అధికారుల ఆశీస్సులతో పదోన్నతులు పొందుతున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ ప్రభాకర్ రెడ్డి, ఎస్ఐ శ్రీకాంత్, ఎస్ఐ అశోక్, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలు బాగా చదువుకొని ఉన్నత స్థానంలో ఉండాలి

## -తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సంస్థ సెక్రటరీ అలుగు వర్షిని



**అక్షరవిజేత, వికారాబాద్ ప్రతినిధి** పిల్లలు బాగా చదువు కొని ఉన్నత స్థానం లో ఉండాలని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ సంస్థ సెక్రటరీ అలుగు వర్షిణి అన్నారు.బుధవారం వికారాబాద్ జిల్లా కొత్త గడి ప్రభుత్వ సోషల్ వెల్ఫేర్ గురుకుల కళాశాల వసతి గృహం ను జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. వసతి గృహం లోని వంటగది, స్టోర్ రూమ్, పిల్లల విశ్రాంతి గదులను హాజరు రిజిస్టర్, స్టాక్ రిజిస్టర్ స్టాక్ నిల్వలు పరిశీలించారు. వంటగదిని పరిశీలించి పిల్లలకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా భోజనం తిని బాగుందని ప్రశంసశించారు. తెలుగు అకాడమీ ఇంటర్మిడియట్ టెక్స్ట్ బుక్స్ పంపిణిని పర్యవేచ్చించారు. పిల్లల గదిని సందర్శించి విద్యార్థులతో మాట్లాడారు. పిల్లల డార్మిటరీ రూమ్ లను పరిశీలించి, మంచాలు రెండు భాగాలుగా చేసి పిల్లలకు గాలి, వెలుతురు వచ్చే టట్లు ఏర్పాటు చేయాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్య అత్యంత శక్తివంతమైన ఆయుధమని దానికి ప్రపంచాన్ని మార్చే శక్తి ఉందని విద్యార్థులు బాగా చదివి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. సెప్టిక్ ట్యాంక్ క్లియరెన్స్ కోసం బడ్జెట్ అంచనా రిపోర్ట్ పంపించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డి సి ఓ సాయి లత, అడిషనల్ సెక్రటరీ హనుమంతు నాయక్, డి సి ఓ సాయి లత సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేను ఒక రైతు బిడ్డ నుండి ఎమ్మెల్యే గా

-వ్యాపార రంగంలో తనదైన ముద్ర అంచలంచెలుగా ఎదిగిన రామారావు పటేల్.

- ముధోల్ నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలనె ఉద్దేశంతో రాజకీయాల్లోకి వచ్చా ఎమ్మెల్యే రామారావు పటేల్.

-ముధోల్ ఎమ్మెల్యే పవర్ రామారావు పటేల్. 69వ జన్మదిన శుభ సందర్భంగా ఆయన స్టోరీ.



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి** మా కృషితో నాస్తి దుర్భిక్షం అన్నారు పెద్దలు.. ఆ మాటలను నిజం చేస్తూ కష్టపడి పైకి ఎదిగిన వ్యక్తి ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్. ఆయన ఈనెల ఆగస్టు 28 న జన్మదినం జరుపుకుంటున్న సందర్భంగా ప్రత్యేక కథనం... మహారాష్ట్రలోని మలక్ జామ్ గ్రామానికి చెందిన పవార్ శ్యామ్ రావు పటేల్ రాధా బాయి దంపతుల పెద్ద కుమారుడు. పవార్ రామారావు పటేల్.. 28 ఆగస్టు 1955వ సంవత్సరంలో భైంసా మండలంలోని దేగాం గ్రామంలో జన్మించారు. అమ్మమ్మ ఊరు దేగాం గ్రామం కావడంతో అతని విద్యాభ్యాసం అంత భైంసా లోనే కొనసాగింది. దివంగత మాజీ మంత్రి గడ్డెన్న గురువు భోజరాం పటేల్ మనవడు ఇయన.ఇంటర్మీడియట్ వరకు భైంసాలో చదివి, హైదరాబాదులోని ధర్మవంత్ డిగ్రీ కళాశాలలో బి.ఎస్. ఇ చదివారు. డిగ్రీ పూర్తి కాగానే బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ గా ఉద్యోగం వచ్చినప్పటికి అ వైపు వెళ్లకుండా వ్యాపారం పైనే మక్కువ పెంచుకున్న ఈయన తన సోదరుడు నాందేడ్ మాజీ ఎంపీ డి. బి. పాటిల్ వద్ద కాటన్ వ్యాపారాన్ని ప్రారంభించారు. అనంతరం తన చిన్నమ్మ కుమారుడైన నారాయణ్ రావ్ పటేల్ తో కలిసి జిన్నింగ్ ఇండస్ట్రీ ఏర్పాటు చేయగా అంచలంచె లుగా ఎదుగుతూ వ్యాపారంలో రాణించారు. 1975 వ సంవత్సరంలో అనసూయ తో వివాహం అయింది. వీరికి ఇద్దరు పిల్లలు.. 1995 సంవత్సరంలో భార్య క్యాన్సర్ బారిన పడడం తో పిన్న వయస్సు లోనే సతీ వియోగం కలిగింది. అప్పటినుండి పిల్లలకు తల్లి తండ్రి ఇయనే అయ్యాడు.. 40 సంవత్సరాల వయసులో నే భార్య చనిపోయినప్పటికీ, బాధను దిగమింగుకుంటూ ఇటు వ్యాపారంలో రాణిస్తూ, పిల్లల్ని ప్రయోజకుల్ని చేయడం లో సఫలికృతుడయ్యాడు.పెద్ద కుమారుడు డాక్టర్ సతీష్ పవార్ దేశం లోనే ప్రముఖ అంకాలాజిస్ట్ గా పేరు తెచ్చుకున్నారు. మన ప్రాంత ప్రజలకు వైద్య సేవలందిస్తూ తండ్రికి తగ్గ తనయుడని నిరూపించుకున్నాడు. చిన్న కుమారుడు సందీప్ పవార్ వ్యాపార రంగం లో రాణిస్తున్నారు. పవర్ రామారావు పటేల్ కు ఇద్దరు అన్నదమ్ములు ఒక చెల్లెలు.. వీరిని సైతం ఆయన ఉన్నత స్థానంలో ఉంచగలిగారు. ఒక సోదరుడు భీంరావ్ పటేల్ బ్యాంకింగ్ రంగంలో ఉద్యోగం సాధించి , మరో సోదరుడు దత్తాత్రేయ జిల్లా ఫారెస్ట్ అధికారి గా ఇటీవలే ఇద్దరు రిటైర్ అయ్యారు.1983 నుండి పరోక్షంగా రాజకీయ ల్లో ఉన్నారు రామారావ్ . పటేల్. మాజీ ఎమ్మెల్యే నారాయణ్ రావ్ పటేల్ తో కలిసి ఓ వైపు వ్యాపార రంగం పై దృష్టి సారిస్తూనే, సోదరునికి రాజకీయాల్లో తోడుగా నిలిచారు.. 2015 సంవత్సరం లో గోదావరి పుష్కరాల సమయం లో లోకేశ్వరం మండలం లోని బ్రహ్మేశ్వరంలో 12 రోజుల పాటు వేలాది మందికి అన్నదానం చేశారు. అప్పటి నుండి తన సతీమణి పేరిట అనసూయ పవార్ ట్రస్ట్ ను ఏర్పాటు చేసి సేవా కార్యక్రమాలు ప్రారంభించారు. ఎస్. ఎస్. స్టడీ సర్కిల్ ను ఏర్పాటు చేసి వందలాది మంది నిరుద్యోగులకు ఉచిత కోచింగ్ ఇచ్చి ప్రభుత్వ ఉద్యోగాలు రావడం లో సఫలికృతుడై వారి కుటుంబాల్లో ఆనందాన్ని నింపారు.. కోచింగ్ తీసుకున్న వారికి అక్కడే మధ్యాహ్న భోజనాన్ని ఏర్పాటు చేశారు. పోలీస్ కానిస్టేబుల్,ఆర్మీ, ఉద్యోగాలకు ఫిజికల్ ట్రైనింగ్ ఇప్పించారు. ఉదయం వేళ వారితో అక్కడే ఉండి శిక్షణలో పాల్గొన్నారు. రిటైర్డ్ ఆర్మీ ఉద్యోగులను ట్రైనర్లు నియమించారు. కానిస్టేబుల్ ఎస్సై ఉద్యోగాల్లో ఇక్కడి ప్రాంతయువత పటేల్ చొరవ తో ఉద్యోగాలు సాధించారు. భైంసా పట్టణానికి ప్రతినిత్యం వచ్చే గ్రామీణ పేదలకు కడుపునింపాలని తన మాతృమూర్తి రాధమ్మ పేరిట రాధమ్మ భోజనాలయాన్ని ఏర్పాటు చేసి పది రూపాయలకు భోజనం అందించారు. అన్నదానం చేయడంలో ఆయనకు సాటి ఎవరు లేరు. ఆలయాల్లో అన్నదానాలు, అయ్యప్ప మహా పడిపూజ,ఏ కార్యక్రమంనిర్వహించిన కడుపునిండా అన్నం పెట్టే తత్వం అయనది. గత పది సంవత్సరాలు గా పేదోడి కష్టాల్లో పాలు పంచుకుంటూ, ఎవ్వరికి కష్టం వచ్చినా పెద్దన్నలా తాను ఉన్ననంటూ ముందుకు సాగాడు. 2018 వ సంవత్సరంలో అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయిన ఎక్కడ నిరాశ చెందకుండా తన సేవా కార్యక్రమాలను కొనసాగించారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా కొనసాగుతూ ప్రతిపక్ష పాత్రలో ప్రజా సమస్యలపై పోరాడారు. 2022 వ సంవత్సరం లో బిజెపి రాష్ట్ర అధ్యక్షులు బండి సంజయ్ సమక్షంలో బిజెపిలో చేరారు. ఆయనకు ఉన్న బలగం, మంచి పేరుతో బిజెపి పార్టీ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో టికెట్ ఇవ్వడంతో భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా విజయం సాధించారు.ముధో లో లో కాషాయ జెండా రేపరెపలాడాలని కలలుగన్న యువత కల రామారావు పటేల్ మూలంగా నెరవేరింది. ఎమ్మెల్యేగా బాధ్యతలు చేపట్టిన నుండి ఆయన అధికారం వచ్చిందని, ప్రశాంతంగా ఉండకుండా రోజుకు పద్దెనిమిది గంటల పాటు ప్రజాసేవలోని నిమగ్నం అవుతున్నారు. 8 నెలల కాలంలోనే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేపడతూ ప్రజా సమస్యల పరిష్కారం దిశగా పయనిస్తున్నారు. అధికారులతో సమీక్షలు, విద్యా వ్యవస్థ పై మార్పు వచ్చేలా ప్రణాళికలు , పేదలకు వైద్యం అందాలన్నా సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు.భ్రష్టు పట్టిన బాసర ట్రిబుల్ ఐటీ ని ప్రక్షాళన చేయాలని అసెంబ్లీలో తన గళాన్ని వినిపించారు. పలుమార్లు ట్రిబుల్ ఐటీ తనిఖీ చేయడం పలు పాఠశాలకు వెళ్లడం ఆయన విద్యారంగం పట్ల ఎంత శ్రద్ధ వహిస్తున్నారో స్పష్టమవుతుంది. రైతులకు సాగునీరు అందించాలన్న ఉద్దేశంతో ఇతర ప్రాంతాలకు రైతులను తీసుకెళ్లి సొంత డబ్బులతో అవగాహన కల్పించారు. భైంసా ఏరియా హాస్పిటల్ పై ప్రత్యేక దృష్టి సారించి, గతం కంటే మెరుగ్గా రోజులకు వైద్య సేవ అందజే యిస్తున్నారు . తన పుట్టినరోజు సందర్భంగా దాదాపు 15లక్షల రూపాయలకు పైగా సొంత డబ్బులతో తన కుమారుడు డాక్టర్ సతీష్ పవార్ అనసూయ పవర్ ట్రస్ట్ పేరిట ఐ సి యు వార్డ్ కు అయ్యే బెడ్స్, వెంటి లెటర్స్, తో పాటు ఇతర సామాగ్రిని అందిస్తున్నారు. నిరంతరం ప్రజా సేవలో ఉన్న వ్యక్తి మరిన్ని విజయాలు సాధించాలని జన్మదినోత్సవ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# శివరాంపల్లి పివిఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ బస్టాప్ ఏర్పాటు చేయాలి

-రాజేంద్ర నగర్ డిపో మేనేజర్ కు వినతి పత్రాన్ని అందజేసిన

-ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు

-అసోసియేషన్ అధ్యక్షులు పి వెంకటేష్, ఉపాధ్యక్షులు డి ఆంజనేయులు



**రాజేంద్రనగర్ అక్షర విజేత** శివరాంపల్లి పివిఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 274 వద్ద ప్రయాణికుల సౌకర్యార్థం బస్టాప్ ను ఏర్పాటు చేయాలని శివరాం పల్లి ఐక్యత వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ మేరకు బుధవారం రాజేంద్ర నగర్ ఆర్ టి సి డిపో మేనేజర్ బద్రీనాథ్ కు వినతి పత్రం సమర్పించారు. శివరాంపల్లి పీవీఎన్ఆర్ ఎక్స్ ప్రెస్ వే పిల్లర్ నెంబర్ 274 బస్సు షెల్టర్ ప్రయాణికులు రోడ్డు నిలబడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఇదే ప్రాంతంలో యూ టర్న్ కూడా ఉండటం తో పాటు వేగంగా వచ్చే వాహనాలతో నిత్యం ప్రమాదం జరుగుతుందో నని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గతం లో ఇక్కడ బస్ షెల్టర్ ను ఏర్పాటు చేయాలని విన్నవించడం జరిగిందని వివరించారు. నిత్యం విద్యార్థులు, ప్రభుత్వ, ప్రయివేట్ ఉద్యోగస్తులు ఇతర ప్రయాణికులు రాకపోకలు సాగిస్తుంటరన్నారు. బస్సు షెల్టర్ లేక ప్రయాణికులు వర్షాలకు తడుస్తూ,ఎండలో ఇబ్బంది పడుతున్నారన్నారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ ఈ బస్సు షెల్టర్ ఏర్పాటు జిహెచ్ఎంసి లో పరిధిలో ఉంటుందన్నారు. మేము మీరిచ్చిన వినతి పత్రాన్ని ఆసరాగా చేసుకుని జిహెచ్ఎంసి అధికారులకు సైతం బస్సు సెంటర్ ఏర్పాటుకు లేఖ రాస్తామని తెలిపారు. అందుకోసం జిహెచ్ఎంసి అధికారులకు వినతి పత్రాన్ని ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు పి వెంకటేష్, ఉపాధ్యక్షులు డి. ఆంజనేయులు, కార్యదర్శి పి.ప్రకాష్ రెడ్డి, శ్రీధర్,సాంస్కృతిక కార్యదర్శి సిద్ధం శ్రీనివాస్, సభ్యులు భూమయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్నీ ఉన్నా ప్రయోజనం సూన్యం

- ఏళ్ల తరబడి నిరుపయోగంగా ఉన్న ఆర్వో ప్లాంట్

- ఎన్నిసార్లు చెప్పిన స్పందించని అధికారులు - తాగునీటి కోసం ప్రజల కష్టాలు.





**అక్షర విజేత / బుట్టాయిగూడెం.** సమస్త ప్రాణి కోటికి నీరే జీవనాధారం. నేటి కలుషితమైన వాతావరణంలో స్వచ్ఛమైన నీరు దొరకడం కష్టమవుతుంది . ప్రభుత్వం సురక్షితమైన మంచినీటిని అందించాలని ఉద్దేశ్యం తో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం ఆర్ ఓ ప్లాంట్లను మంజూరు చేసింది.ఏజెన్సీ గ్రామాలలో స్వచ్ఛమైన నీరు అందించాలనే ఉద్దేశంతో తెలుగుదేశం ప్రభుత్వం 2014 - 2019 సంవత్సరాల మధ్య ఆర్వో ప్లాంట్లను ఇవ్వడం జరిగింది. గ్రామాలలో స్వచ్ఛమైన నీటిని అందించడం, తద్వారా కలుషితమైన నీటి వలన వచ్చే రోగాలను తగ్గించవచ్చుననే ముఖ్య ఉద్దేశ్యం తో ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ప్రభుత్వ ఉద్దేశ్యం మంచిదైనప్పటికీ అధికారుల నిర్లక్ష్యం వలన ఈ పథకం యొక్క లక్ష్యం పూర్తిగా నీరు గారి పోయింది. లక్షలాది రూపాయల ప్రభుత్వ సొమ్ము బూడిదలో పోసిన పన్నీరై పోయింది.ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ ఫలాలు అందని ద్రాక్షాలుగా మిగిలాయి. ప్రతిరోజు తాగునీటి కోసం బుట్టాయిగూడెం తప్పక వెళ్లాల్సిన పరిస్థితి.నీళ్లు తీసుకువచ్చే పరిస్థితి లేనప్పుడు ఇక్కడ ఉన్న నీటిని తాగి వ్యాధుల బారిన పడుతున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయం పై అక్షర విజేత అడుగగా గ్రామస్తుడైన కంగాల రాజు ఈ విధంగా స్పందించారు . మా కంసాలి కుంట గ్రామానికి ఆర్వో ప్లాంట్ వచ్చిందని సంతోషించాము.అధికారులు వచ్చి , గ్రామస్తులు షెడ్డు నిర్మించినట్లయితే తాము ఆర్వో ప్లాంట్ ను ప్రారంభిస్తామని , త్వరగా షెడ్డు నిర్మాణం చేపట్టాలని ఆదేశించారని తెలిపారు . గ్రామంలో ఉన్న ప్రతి ఇంటి వద్ద నుండి షెడ్డు నిర్మాణానికి 500 - 1000 రూపాయలు వసూలు చేసి మరి షెడ్డు నిర్మించామని అన్నారు. షెడ్డు నిర్మించి , సుమారు 5 - 6 సంవత్సరాలు అయ్యిందని, కానీ అప్పటినుంచి అధికారుల జాడలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామంలో ఆర్వో ప్లాంట్ ను ఏర్పాటు చేసి స్వచ్ఛమైన నీటిని గ్రామస్తులకు అందిస్తారని ఆశిస్తున్నామని వ్యాఖ్యానించారు.

# గురుకృపా ఒకేషనల్ జూనియర్ కళాశాల ఆధ్వర్యంలో గ్రామస్తులకు ఉచితంగా షుగర్,బీపీ పరీక్షలు నిర్వహించారు



**అక్షర విజేత నిర్మల్ జిల్లా ప్రతినిధి.** భైంసా మండలం చింతలబోరి గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో గురుకృపా ఒకేషనల్ కళాశాల విద్యార్థులు గ్రామ ఆరోగ్య దినోత్సవం పేరుతో గ్రామస్తులకు ఉచిత బిపి,షుగర్ పరీక్షలు,ఔషధ మొక్కల పరిచయం మరియు వితరణ,వివిధ దీర్ఘకాలిక వ్యాధులను నయం చేసే యోగా పద్ధతుల గురించి గ్రామస్తులకు వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్,ఆర్ఎంపి వైద్యులు సాయినాథ్,గురుకృపా ఒకేషనల్ కళాశాల ప్రిన్సిపల్ సాయినాథ్,గ్రామస్తులు నరేష్, కళాశాల విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాల నిర్వాహకులతో సమావేశం ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి



అక్షర విజేత, ఆగస్టు 28 (సికింద్రాబాద్ ప్రతినిధి) వినాయక చవితి వేడుకలలో ప్రతి ఒక్కరు నిబంధనలను పాటించాలని బోయిన్పల్లి ఇన్స్పెక్టర్ లక్ష్మీనారాయణ రెడ్డి వెల్లడించారు. నేడు బోయిన్పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వినాయక మండప నిర్వాహకులతో అశోక గార్డెన్ లో సమావేశాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం బోయిన్పల్లిలో వినాయక చవితి వేడుకలు ఘనంగా జరుగుతాయని దానికి అనుగుణంగా పోలీసులు సైతం భద్రతాపరంగా అన్ని చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. అస్మత్ పెట్ చెరువు లో నిమజ్జన వేడుకలకు సంబంధించి అన్ని శాఖల అధికారులతో కలిసి సమన్వయంగా ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఈ నవరాత్రి వేడుకలు ప్రతి ఒక్కరు నిబద్ధతతో జరుపుకోవాలని, అదేవిధంగా పోలీసులకు సహకరించాలని సూచించారు. బోయిన్పల్లి పరిధిలో ప్రతి మండపాన్ని జియో ట్యాగ్ చేసి మానిటరింగ్ చేయడమే కాకుండా గస్తీ నీ నిర్వహిస్తామని, విగ్రహాన్ని పెట్టే ప్రతి ఒక్కరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకొని అనుమతి తీసుకోవాలని వారికి సూచించారు. ఈసారి కూడా ఎట్టి పరిస్థితిలో డీజే అనుమతించబోమని తేల్చి చెప్పారు. ఈ కార్యక్రమంలో బోయినపల్లి ఎస్సై లు వి.శివ శంకర్, ఎస్సై హిమ తదితరులు పాల్గొన్నారు

# బీద విద్యార్థికి లాప్టాప్ అందజేసిన లయన్స్ క్లబ్ ప్రతినిధులు




అక్షర విజేత, తాండూరు తాండూర్ పట్టణానికి చెందిన బీద విద్యార్థి శివాని బి,బి,ఏ చదువుతున్న ఆమెకు చదువు కోసం లాప్టాప్ అవసరపడింది దీంతో. విషయాన్ని లైన్స్ క్లబ్ ప్రతినిధులకు తెలియజేయడంతో వెంటనే స్పందించిన లైన్స్ క్లబ్ అధ్యక్షులు రొంపల్లి సంతోష్ కుమార్, దాతల సహకారంతో డాక్టర్ సంపత్ కుమార్, లయన్స్ మహమ్మద్ బాసీద్ అలీ సహకారంతో నూతన లాప్టాప్ ను కొనుగోలు చేసి బి బి ఏ చదువుతున్న శివానికి బుధవారం అందరి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ ప్రతినిధులు మాట్లాడుతూ సేవ చేయడమే లైన్స్ క్లబ్ యొక్క ముఖ్య ఉద్దేశమని అందులో విద్యార్థులకు చదవడానికి ఉపయోగపడేందుకు ముందుకు వస్తామని అన్నారు. అంతేగాక లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో చేస్తున్న ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కూడా అందరూ సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. సంవత్సరంలో వెయ్యి మందికి చూపు అందించాలనేదే తమ లక్ష్యమని అన్నారు ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సంతోష్ కుమార్ క్లబ్ సీనియర్ సభ్యులు సల్ల దామోదర్, జోన్ చైర్మన్ బసన్నప్ప, డాక్టర్ సంపత్, మరియు కార్యదర్శి వీరప్రసాద్ , వినోద్ జైన్ ప్రసారం బసవరాజు, శివకుమార్, సోనీ తదితరులున్నారు

# మూతబడిన పాఠశాలను తిరిగి తెరిపించాలి... పిల్లల భవిష్యత్తును కాపాడాలి



అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో: తీర్యాణి మండలంలోని ఉపాధ్యాయుల బదిలిలు చేపట్టాలి మూతబడిన టి డబ్లు పి ఎస్ పాఠశాలలను వెంటనే తెరిపించి ఆదివాసి విద్యార్థులను చదువులను కొనసాగే విధంగా చూడాలని ఈ సందర్భంగ పి వో ఐ టి డి ఎ సారమ్మకు మీతో మన మనవి చేయునది ఏమనగా తిర్యాణి మండలం లోని గిరిజన ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బదిలీలు పదోన్నతులు వల్ల మూతపడ్డాయి రొంపల్లి కాంప్లెక్స్ పరిధిలోని పాఠశాలలో 1. అర్జున్ లొద్ది.2 మాణిక్య పూర్ అలాగే. తంగడి పంగిడి మాధరా. కాంప్లెక్స్ పరిధిలో.టి దబ్లు పి ఎస్.బుర్సుగూడ... 2.వాడి గూడ జండగూడ గోవేన పోసుగోమ్మి రెండు కాంప్లెక్స్ లో పరిధిలో 150 మంది ఆదివాసి విద్యార్థులు చదువుకు దూరంగా వ్యవసాయ పనులు పశువుల కాపరిగా మేకలు మెస్తున్నారని ఆ పరిధిలో సిఆర్టి నియమించి ఆ పాఠశాలను పున ప్రారంభించే విధంగా చేయగలరని తుడుం దెబ్బ జిల్లా.కొ.కన్వీనర్ గెడం.సుభాష్ తెలియజేశారు.

# రెడ్ చిల్లీస్ హోటల్ ను ప్రారంభించిన దేవరకొండ ఎమ్మెల్యే

అక్షరవిజేత,దేవరకొండ రెడ్ చిల్లీస్ హొటల్ ను ప్రారంభించి, షాప్ యాజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ దేవరకొండ పట్టణంలోని శివాజీ నగర్ సత్య సాయి కాలేజీ రోడ్డు వద్ద ఏర్పాటు చేసిన రెడ్ చిల్లీస్ హొటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరై, రెడ్ చిల్లీస్ హొటల్ ను ప్రారంభించి,షాప్ యాజమానికి శుభాకాంక్షలు తెలిపిన దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అనంతరం షాప్ యజమాని ఎమ్మెల్యే కు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమైన ఆహ్వానితులు రిటైర్డ్ అడిషనల్ కలెక్టర్ ముశిని వెంకటేశ్వర్లు వనం బిక్షమయ్య గాజులు ఆంజనేయులు వనం జగదీశ్వర్లు యజమాన్యం వనం చిరంజీవి రావిరాల ఉమాశంకర్ విడం క్రాంతికుమార్ షాప్ యజమాన్యం తదితరులు పాల్గొన్నారు



# పిట్లం ప్రభుత్వ ఆసుపత్రి గేటు వద్ద రోగి నిరసన




అక్షర విజేత పిట్లం. ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట రోగి తోపుడు బండ్లు పెట్టి తమ కూతురుకు జ్వరం వచ్చిందని వెళ్తే పట్టించుకునే నాధుడే లేరని ఆసుపత్రిలో సిబ్బంది గేటు వద్ద చేసి నిరసన తెలిపారు. కామారెడ్డి జిల్లా పిట్లం మండల కేంద్రంలో నీ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం పిట్లం గ్రామానికి చెందిన కిరణ్ కూతురు అవంతికను జ్వరం వచ్చిందని పిట్లం ప్రభుత్వాసుపత్రికి తీసుకొస్తే విధుల్లోకి ఎవరు రాలేదనీ పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తూ ఆస్పత్రి గేటు ఎదుట తోపుడు బండ్లు పెట్టి నిరసన వ్యక్తం చేశారు. పోలీసులు వచ్చి వారితో మాట్లాడి నచ్చజెప్పడంతో బండ్లు తీసేశారు. కావు న సంబంధిత పై అధికారులు దీనిపై దృష్టి సారించాలని ప్రజలు కోరారు.

# వివాహ వేడుకకు హాజరైన నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి జహీరాబాద్ ఇన్చార్జి డాక్టర్ ఏ చంద్రశేఖర్



అక్షరవిజేత, మోమిన్ పెట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కోహిర్ మండలం సజ్జపుర్ గ్రామ వాస్తవ్యులు మేతరి వసంత్ కుమార్తె సంధ్య -శ్రీకాంత్ ల వివాహం మెమిన్ పేట్ మండల కేంద్రంలోని బి.కే.ఆర్ పంక్షన్ హాల్ లో జరిగిన వివాహానికి హాజరైన నూతన వధూవరులకు మాజీ మంత్రి డాక్టర్ ఏ చంద్రశేఖర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# క్యూఆర్టి సిబ్బందికి విధుల గురించి మూడు రోజుల శిక్షణ కార్యక్రమం



అక్షర విజేత సిద్దిపేట ఈ కార్యక్రమంలో ఏఆర్ అడిషనల్ డీసీపీ రామచంద్రరావు మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం క్యూఆర్టి సిబ్బందికి సిఏఆర్ హెడ్ క్వార్టర్ లో ధర్నాలు రాస్తారోకులు శాంతి భద్రతల సమస్యలు తలెత్తినప్పుడు నిర్వహించవలసిన విధుల గురించి మూడు రోజుల శిక్షణా కార్యక్రమం బుధవారం రోజు ప్రారంభించడం జరిగిందని తెలిపారు.

ధర్నాలు రాస్తారోకోలు జరిగినప్పుడు ఎవ్వరికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వారిని ఎలా లిఫ్ట్ చేయాలి అనే అంశాల పైన శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఏదైనా శాంతిభద్రతల సమస్య తలెత్తినప్పుడు ఏ విధమైన విధులు నిర్వహించాలి విధులు నిర్వహించే సమయంలో మెలుకువలు ఎలా పాటించాలి అనే అంశాన్ని శిక్షణ ద్వారా తెలియపరచడం జరుగుతుందన్నారు.

సిబ్బంది క్రమశిక్షణతో విధులు నిర్వహించాలని సూచించారు. ఏదైనా సంఘటన జరిగితే ఉన్నతాధికారుల ఆదేశానుసారం ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే సంబంధిత ప్రదేశానికి చేరుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఆర్ఐ అడ్మిన్ పూర్ణచందర్, ఆర్ఎస్ఐలు బాలకృష్ణ, అంజయ్య, పుష్ప, మరియు క్యూఆర్టి సిబ్బంది పాల్గొన్నారు.

Printed, published and owened by B.ANILKUMAR,H.NO:2-6, tharigoppula,jangaon dist; pin : 506224, Telangana state.published at DAIWIK PUBLICATIONS Pvt.ltd. printed at SNEHITHA PRINTERS, H.NO: 2-6, tharigoppula,jangaon Dist.pin : 506224, Telangana state.Editor : B.ANILKUMAR,Title code : TELTEL 02009,Cell : 7702866885.vijethatelugudaily@gmail.com